నాలుగు పేజీలు అ.పి. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 13-5-55 శుక్రవారం

గోలకొండ పత్రిక
సంవత్సరం చందా అ.పి. రు. 25— 0—0
ఆరుమాసముల చందా „ 13— 0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మే నేజరు
గోలకొండ పత్రిక

స్థాపితము 1925
రిజిస్టర్డు H నెం. 45
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.
సంపుటము 8
సంచిక 108

పాక్ అఫ్గాన్ వివాదంలో నాసర్ మధ్యవర్తిత్వం

కైరో, మే 13

తూర్పు ప్రధాని జమాల్ అబ్దుల్ నాసర్ పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దు వివాదంలో మధ్యవర్తిత్వాన్ని నెరపుతున్నాడని కైరో రేడియో ప్రకటించింది.

కైరోలోని పాక్ రాయబారి తఫాజుల్ అలీ కల్నల్ నాసర్‌ను కలసి పాకిస్థాన్ శాంతియుత పరిష్కారాన్ని కోరుతున్నదని తెలిపారు. పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్ వివాద పరిణామాల పట్టి అవసరమైన నాసర్ పాకిస్థాన్‌కు వెళ్ళే అవకాశం ఉన్నదని చెప్పబడుతున్నది.

(యు పి ఐ)

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధి

ఆంధ్ర పి.సి.సి. అధ్యక్షుని ఎన్నిక

జూన్ 4 న జరుపుటకు నిర్ణయం

విజయవాడ, మే 22

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎన్నికకై జూన్ 4వ తేదీ నిర్ణయింపబడినది. ఆంధ్ర పి.సి.సి. సభ్యులు ఈరోజు పగలు రెండుగంటలకు ఆంధ్ర రత్నభవనంలో సమావేశమవుతారు.

ఇటీవల బరంపురంలో ఎ.ఐ.సి.సి. సమావేశం జరిగినప్పుడు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ హైకమాండ్‌తో సంప్రదించి ఈ తేదీని నిర్ణయించారు.

పి-సి-సి- అధ్యక్షతకై ఎన్ జి రంగా, కె రఘురామయ్య, పర్వతం రాజు, ఎ సత్యనారాయణరాజాగారల పేర్లు సూచింపబడుతున్నవి.

ఆంధ్ర ముఖ్యమంత్రి గోపాలరెడ్డి, ఉప ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, కళా వెంకటరావుగారలు బరంపురం నుండి ఇక్కడికి వచ్చారు. వీరు బరంపురంలో కాంగ్రెసు హైకమాండ్‌తో చర్చించినప్పుడు పి-సి-సి అధ్యక్షుడ్ని ఎన్నిక పొరుపులకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో జరుగాలని సలహా ఇవ్వబడినది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాధవన్ నాయర్ పత్రికా ప్రతినిధులతో గతరాత్రి మాట్లాడుతూ ఆంధ్ర పి-సి-సి ఎన్నిక ఏకగ్రీవంగా జరుగవచ్చునన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. ఆంధ్ర పరిస్థితుల ఎప్పటికప్పుడు తెలుసుకొంటూనే ఉన్నానని అన్నారు వీరు.

గత డిసెంబర్‌లో పి-సి-సి-అధ్యక్ష ఎన్నిక జరుగవలసిఉండేను. ఇదిమార్చి 10వ తేదీకి వాయిదా వేయబడినది. అప్పుడు యునైటెడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పి-సి-సి- అధ్యక్ష ఎన్నిక జరుగవలసి ఉండగా యు పి-సి నాయకుని ఎన్నికమాత్రం జరిగి తిరిగి పి-సి-సి అధ్యక్ష ఎన్నిక వాయిదా వేయబడినది.

(యు-పి-ఐ)

సాంఘిక శాసనాలు

ప్రజా సహకారంలేనిది విజయవంతంకాదని పటాస్కర్

బొంబాయి, మే 12

భారత ప్రభుత్వ న్యాయ శాఖా మంత్రి హెచ్ వి పటాస్కర్ ఇక్కడ మాట్లాడుతూ హిందూకోడ్ బిల్లుగాని లేక ఇతర సాంఘిక బిల్లుగాని ప్రజాసహకారం ఉంటే తప్ప విజయవంతంగా అమలు జరుగగలదని అభిప్రాయ పడినారు. అభివృద్ధికరమైన సాంఘిక శాసనాల ప్రజలలో సాంఘిక జాగృతిని కలిపించేలేవడం సరియగు విధానమని నూచించారు శ్రీ పటాస్కర్.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ సాయంకాలం వీరిని అభినందిస్తూ విర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ సెలక్టు కమిటీ సభ్యులు విభిన్నమైన తీవ్రభావాల కలిగిఉన్న వ్యక్తులకి సహకార సామరస్యముల ప్రదర్శించి కంపెనీ శాసనముల సవరణ బిల్లుపై ఒక అంగీకారానికి రాగలిగినని పేర్కొన్నారు. (యు పి ఐ)

భూసార రక్షణ

రు. 45 కోట్ల స్కీములు

ఊటకమండల్, మే 12

దేశపు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో భూసార పరిరక్షణకై చేర్చవలసిన రు 45 కోట్ల స్కీముల వివిధ రాష్ట్రాల ప్రధాన అటవీ అధికారులు ఇక్కడ చర్చించారు.

ఈ స్కీముల అమలుకు రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం విడదలలపై ఆర్థిక సహాయాన్ని ఇవ్వవలెనో చర్చించడం జరిగినది.

భూసార పరిరక్షణకై 6175 చదరపు మైళ్ళ విస్తీర్ణాలలో చర్యలుగైకొనబడుతుంది. రు 25 కోట్లు ఈ నిమిత్తము ఖర్చు చేయబడుతుంది. ఇదికాక రు 5 కోట్లు ఎడారి భూముల అభివృద్ధికి ఖర్చుచేయబడుతుంది. (యు-పి-ఐ)

రష్యా శాంతి కాంక్ష

జపాన్ ప్రధాని విశ్వాసం

టోకియో, మే 11

జపాన్ ప్రధాని ఇషిరోహటోయామా తనకు రష్యా శాంతియుత అభిప్రాయాలు కలిగిఉన్నట్లు విశ్వాసమున్నదని ప్రకటించారు.

పార్లమెంట్, కమ్యూనిస్టు చైనాల మధ్య భయంకరయుద్ధం సాగుతున్న తరుణంగా రష్యా యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు చేసిందని ఆయన నేడు జపాన్ పార్లమెంటు బడ్జెటు సెషన్‌లో మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రష్యాకు దురాక్రమణోద్దేశాలు లేవని, కారణం లేకుండా జపాన్‌పై రష్యా దాడిజరపదని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అగ్ని ప్రమాదం

నాగపూర్, మే 12

శ్రీసింధురైన్ మిల్లు దాల్ మిల్లులో అగ్ని ప్రమాదంవల్ల రు ఒకలక్షకు పైగా నష్టం కలిగినది.

రెండు గంటల తీవ్ర కృషిపై అగ్నిని అర్పబడినది.

సంక్షేమ కృషికై స్వచ్ఛంద విరాళాలు

నల్లగొండ జిల్లాలో రూ 70,000 ల సేకరణ

హయిద్రాబాద్, మే 12

పబ్లిక్ వర్క్స్, కార్మిక శాఖల ఉపమంత్రి శ్రీ యం యస్ రాజలింగం మిర్యాలగూడెం తాలూకా మూసవడ్డ భారత సేవక సమాజ విద్యార్థుల శిబిరాన్ని ప్రారంభిస్తూ, భారత సేవకసమాజము తమ పిల్లలు ఆదర్శ పౌరులగునట్లుగా వారికి బోధించుటకు పవిత్రమైన మాతృదేవీస్థానము నాశ్రయించుకొన్నదని అన్నారు.

దేవరకొండ తాలూకాలోని పెద్దమునగాలలో రైతులు మంత్రిగారికి నందికొండ ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి తమ భయాందోళనలను తెలుపుతూ, సేద్యంకొరకు తమకు భూములు కేటాయించవలసినదిగా అభ్యర్థించారు. కాలదేవ్‌పల్లి కాలవపై ఒక ఆనకట్ట నిర్మించినట్లయితే దాక్రింద వెయ్యి ఎకరములభూమికి నీటివసతులు పుష్కలంగా లభించగలదనుకూడా తెలియజేశారు. ఉపమంత్రిగారు, భూమిపంపిణీసంఘం వాణిజ్యసమన్వయాలు పరిష్కరించగలదని వారిగ్రామం నందికొండ ప్రాజెక్టులో మునిగిపోయే సమయంలో ప్రభుత్వం వారికి పునరావాసం కల్పించేనిమిత్తం ప్రత్యామ్నాయంగా విర్పాటుచేయగలదని చెప్పారు.

నల్గొండలో ప్రభుత్వాధికారులు ఉపమంత్రిగారికి స్వచ్ఛంద విరాళవధ కంపెనియమై చెబుతూ సంక్షేమ కార్యకలాపాలందు లాభం పొందేవారు విరాళాలు ఇచ్చారని, కొన్ని పనులు ఇదివరకే ఆరంభింపబడ్డాయని తెలియజేశారు. 1954 55 సంవత్సరంలో స్వచ్ఛంద విరాళవధకం కొరకు రూ 5 లక్షలు కేటాయించబడినవి. జిల్లాలో 20 పనులకు ఇంకనూ సుంకారీ ఇవ్వవలసియున్నది. ఇప్పుడుజరుగుతున్న పనులకు సుమారు రూ 2,50,000 ల ఖర్చు కాగలవు. స్వచ్ఛందవిరాళకూటంలో రు 70,000 లు సేకరించబడినవి. 1955-56 సంవత్సరంకొరకు ప్రభుత్వం రూ 10 లక్షలు కేటాయించింది.

నర్వేపల్లి నియోజకవర్గం

జూలై 3 న ఉపఎన్నిక

కర్నూల్, మే 12

నెల్లూరుజిల్లా నర్వేపల్లి నియోజకవర్గంనుండి ఆంధ్ర అసెంబ్లీకి ఒక ఎన్నికను జరిపించుటకు ఎలక్షన్ కమిషన్ జూలై 3 వ తేదీన నిర్ణయించినది. ఆంధ్రముఖ్యమంత్రి గోపాలరెడ్డి శాసనసభకు నర్వేపల్లిఅభ్యర్థుగానియోజకవర్గాలు రెండునుండి ఎన్నికయినందున ఒక దానికి రాజీనామాఇచ్చారు. (యు పి ఐ)

పాక్ విద్యా మంత్రి

సంప్రదింపులకు ఢిల్లీకి రాక

కొత్తఢిల్లీ, మే 12

పాకిస్థాన్ విద్యామంత్రి కల్నల్ అబిద్ హుసేన్ లండన్‌లోని ఇండియా హౌస్ లైబ్రరీని సూర్చి సంప్రదింపులకు ఇక్కడికి వచ్చారు. వీరు త్వరలో విద్యామంత్రి మౌలానా ఆజాద్‌ను కలిశారు. కల్నల్ హుసేన్ వెంట పాకిస్థాన్ విద్యా మంత్రాంగ డిప్యూటీ సెక్రటరీ షరీఫ్ మరియు డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ హుసేన్ పంజాబ్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు కూడా వచ్చారు. (యు-పి-ఐ)

పెట్టుబడివ్యయంలో 25 శాతము కేటాయింపు

లాహోర్, మే 12

భారత ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడులలో పరిశ్రమల భాగం 25 శాతము ఉండగలదని రాష్ట్రాలకు వాణిజ్య అభివృద్ధియాల కొరకై అందచేయబడిన ముసాయిదా ప్రతిపాదనలు సూచిస్తున్నవి.

ఆర్థిక వేత్తలచే దాదాపు అమోదింపబడిన ఈప్రతిపాదనలు పరిశ్రమలలో ప్రభుత్వ విభాగపు అభివృద్ధికి రు. 11 వరంధల కోట్లను ప్రయివేటు విభాగానికి రు 450 కోట్లను అలాట్ చేసినది.

ఉక్కు ఇనుము పరిశ్రమకై 30 4 శాతము అలాట్ చేయబడినది. దీని తర్వాత భారీయంత్రపరికరాల ఉత్పత్తి విద్యుచ్ఛక్తి సామాగ్రి ప్రజలకొరకుగోవస్తువులకు వరుసగా కర్జీ ఇవ్వబడినవి.

ఇందు మరియు చేతివర్తకులనగా ఏకో వివరించబడి ముఖ్యంగా కొనగోలు వస్తువులకై పరిశ్రమలకై చేయబడిన మొత్తం అలాట్‌మెంట్‌లో 14 3 శాతము ప్రత్యేకింపబడినది.

భారతదేశానికి పిట్రోలుకొరకు అధికముగా కలదు ఈదేశము పెట్రోలు అవసరములకై అధికముగా ఇతరదేశములపై ఆధారపడుతున్నది. అందువల్ల ఈకొరతను తీర్చుటకు మానగలుగుట గొనేందుకు దాశాపు మూడువందలమిలియన్ల సింథటిక్ పెట్రోలుఉత్పత్తికి ఒక ప్రభుత్వయంత్రాగారాన్ని ఎర్పరచుటకు ప్రతిపాదన చేయబడినది. దీనికి పరిశ్రమలకుగాను చేయబడిన మొత్తం అలాట్‌మెంటులో 57 శాతము భాగముకలదు.

సిమెంట్ కెమికల్స్ మొదలగునవి ఎరువులు ఫ్యాక్టరీలకు అవసరమయ్యే వస్తువులకు ఒక్కొక్కదానికి 71 శాతము పరిశ్రమలకై చేయబడిన పెట్టుబడులనుండి ప్రత్యేకింపబడినది. ఇక ఖనిజములకు కొత్తగనుల కనుగొనుటకు 54 శాతము అలాట్ చేయబడినది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖనిజముల అభివృద్ధినంధ్యకై 36 శాతము ప్రత్యేకింపబడినది.

వచ్చే ఆరుదు సంవత్సరాలకై దేశపు పారిశ్రామికాభివృద్ధికి బ్లూప్రింటు తయారుచేయడంలోనున్న ఆదర్శం అనగా విదేశాలనుండి ఉత్పత్తి చేయబడిన సరుకుల దిగుమతి చేసుకొనుటనుండి దేశాన్ని స్వతంత్రం చేయుట దృష్టిలో ఉంచుకొనబడినది.

ఉద్యోగావకాశాల కల్పనవిషయమై 18 మిలియన్ ప్రజలకు ప్రతి సంవత్సరం పనుల చూపాలని ప్రతిపాదన కలదు. ఈప్రణాళికలోనిపెట్టుబడి గరిష్ఠ పరిమితుల అందుకొనినద్వితీయ పంచవర్షప్రణాళిక ఆఖరువరకు నిరుద్యోగం అదుపులోనికి తేబడగలదు.

దేశపు వ్యవసాయ ఆర్థికవ్యవస్థను సూర్చి భూముల పునః పంపకం త్వరితంచేయవలసిన అవశ్యకత వివరింపబడినది. ప్రతి రాష్ట్రంలో గరిష్ఠభూవనతి నిర్ణయం మిగుల భూముల రైతులకు పంచునని త్వరితంగా జరుగాలనివీలైతే దేశవ్యాప్తంగా కొన్ని పూతాలు ఉండాలని భూమి పంపకంపని 1958 వరకు పూర్తి కావాలని కోరబడినది. (యు పి ఐ)

అమెరికా నెయ్యి

మద్రాస్, మే 11

యు ఎస్ ఏ చర్చ్ వరల్డ్‌సర్వీస్ వారు కానుకగా ఇచ్చి 11 వందల టన్నుల అమెరికా కానెయ్యి నేడు మద్రాసుకు వచ్చినది.

దీన్ని మూసివేసి పెట్టబడిన కెయ్యిని ఎ ఎస్ ప్లయింగ్ ఈగిల్ తెచ్చినది. ఇది దక్షిణ భారతంలో పంపకానికై ఇవ్వబడినది. (యు పి ఐ)

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనమిక్స్

ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని ఆపివేయుటకు సిఫారసు

హయిద్రాబాద్, మే 12

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనమిక్స్ వ్యవహారాల విచారించుటకు హయిద్రాబాదు ప్రభుత్వం ఏర్పరచిన త్రైసభ్యకమిటీ తమనంధ్యకు ఇచ్చుచున్న ఆర్థిక సహాయాన్ని నెంటనే ఆపివేయవలసినదిగా సిఫారసు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈకమిటీ ప్రొఫెసర్ జి పీరభద్రుడు (చైర్మన్) డా॥ ఎస్ భగవంతం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి ఆర్థికశాఖ కార్యదర్శి గారలతో కూడుకొన్నది.

ఈ ఇన్‌స్టిట్యూట్‌కు హయిద్రాబాదుప్రభుత్వం రు 40 వేలు భారత ప్రభుత్వం రు 50 వేలు ఇచ్చుచున్నవి. ఈ కమిటీసిఫారసుల ప్రభుత్వము పరిశీలిస్తున్నది. (ఎ ఎన్ ఎస్)

తాత ఉక్కు కర్మాగార విస్తృతీకరణ

అమెరికా ఆర్థిక సహాయానికి ప్రయత్నం

బొంబాయి, మే 12

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ జంషెడ్‌పూర్ విస్తృతీకరణకై అమెరికాయందు ఆర్థిక సహాయాన్ని పొందుటకు ఈ కంపెనీయొక్క ముగ్గురు సభ్యుల ప్రతినిధివర్గం సంప్రదింపుల జరుపగలదు. ఈ ప్రతినిధి వర్గంలో కె ఆర్, డి టాటా కంపెనీ చైర్మెన్, కె డి చోక్సీ వైస్‌చైర్మెన్ ఎ.డి శ్రీనివాసన్ డైరెక్టర్ కలరు.

శ్రీయుతులు టాటా మరియు చోక్సీ నేటి సాయంత్రం లండన్‌కు వెళ్ళారు. అక్కడ ప్రాథమిక కలసుకొని యునైటెడ్ స్టేట్సుకు వెళ్ళి అక్కడి పరిధాన బ్యాంకులతోను ప్రపంచ బ్యాంకు అధికారులతోను సంప్రదింపవగలరు.

టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ విస్తృతీకరణకు రు 60 నుండి 70 కోట్లు కావలసివస్తున్నది. ఈ విస్తృతీకరణవల్ల ఉత్పత్తిశక్తి 8 లక్షలటన్నులనుండి రెండు మిలియన్ టన్నులకు పెరుగగలదు. టాటా వచ్చేనెల లండన్‌కు ఇంటర్ నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన వెళ్ళివస్తుకు ఎయిర్ ఇండియా ఇంటర్ ఇండియా ఇంటర్ నేషనల్‌కు కొత్తరకం విమానాలు తెచ్చుటకు ప్రయత్నింపగలదు. (యు-పి-ఐ)

పాకిస్థాన్‌లో తిరిగి రాజకీయ సంచలనం

ఫెడరల్ కోర్టు వివరణ దృష్ట్యా రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలకు సన్నాహాలు

కరాచి, మే 12

పాకిస్థాన్ ఫెడరల్ కోర్టు రాజ్యాంగ నిర్మాణ పరిషత్తుకు పూర్తి సార్వభౌమత్వాన్ని ఇవ్వడంవల్ల తిరిగి పాకిస్థానులో రాజకీయ సంచలనం ప్రారంభమైనది.

రాజ్యాంగపరిషత్తులో ప్రవేశించుట రాజ్యాంగం సిద్ధమయినతర్వాత దానిని ఆమోదించి జరుగునజనరల్ ఎన్నికలలో పాల్గొనుటకు అవామీలీగ్, ముస్లింలీగ్‌లు రెండూ సిద్ధమవుతున్నవి.

పాకిస్థాన్ ప్రధాని ముస్లింలీగ్ అధ్యక్షుడగు మహమదలీ కరాచీలోని లీగ్ కార్యకర్తలకు కలుస్తున్నారు. ఎన్నికల తేదీలు ప్రకటింపబడిన అంతనే సెంట్రల్ పార్లమెంటరీ బోర్డును సమావేశపరచి ముస్లింలీగ్ తరఫున ఎయేఅభ్యర్థులకు ఇవ్వాలో నిర్ణయించడం జరుగుతుందని దీనితర్వాత లీగ్ కౌన్సిల్ సమావేశం నాయిదాచేయబడుతూ వస్తూవున్న క్రొత్తపాలీ లీగర్లసమావేశం జరుపబడుతుందని మహమదలీ తెలిపాడు.

ముస్లింలీగ్ నేడు ఎన్నో గ్రూపులు మూకాలలో విభజింపబడి ఐక్యతలోర వడిపోవున్నది. దీనిలో ప్రవేశించినఅనైక్యతాలీలను తొలగించి సంఘటితంచేయుటకు కృషిజరుగుచున్నది. ఈ ప్రయత్నం ఫలించినచో ముస్లింలీగ్ జనరల్ ఎన్నికలలో తన పూర్వబలాన్ని నిలుపుకొనగలదు. సుహ్రావర్దీ తన అవామీలీగ్‌కు బలాన్ని సంపాదించుకొనుటకై తన కృషిచేస్తున్నాడు. ఇటీవల తూర్పుపాకిస్థాన్‌కు వెళ్ళినప్పుడు రాష్ట్రపు వివిధ భాగాల పర్యటించి అవామీలీగ్ వర్గాలలో ఐక్యతను పెంచడానికి ప్రయత్నించేశాడు. వచ్చేతుపాకిస్థాన్‌లోనూడా అవామీశాఖలు ఎర్పరచబడుతున్నవి. సింధు పంజాబ్, సరిహద్దురాష్ట్రం, కరాచీలలో దీనిశాఖలు ఎర్పరచబడుతున్నవి. (యు పి ఐ)

విజయవాడ రైల్వే స్టేషన్

వాగన్‌ల సరఫరా శక్తి హెచ్చింపు

కొత్తఢిల్లీ, మే 12

ఆంధ్రలోని విజయవాడ రైల్వే స్టేషన్ వాగన్ సరఫరాశక్తి 41 శాతము పెంచబడగలదు. ప్రస్తుతం మూడువందల వాగన్‌లే రోజుకు ఇక్కడినుండి సూడ్స్‌ట్రాఫిక్‌ను నిర్వహిస్తున్నవి. ఈ శక్తి 420 వాగన్‌లకు పెంచబడగలదు. ఈ నిమిత్తమై విజయవాడస్టేషన్ యార్డరీమాడల్ చేయబడగలదు. దీనికి రైల్వేబోర్డు రు 88 లక్షల మంజూరు చేసినది. ఇది ఎప్పుడయితే పూర్తి చేయబడగలదో అప్పుడుండి మూడువందల వాగన్‌లకు ఒక వాగన్ చొప్పున సప్లయి చేయబడగలదు. (యు. పి ఐ)

ఆంధ్రఫల ప్రదర్శన

విజయవాడ, మే 12

ఆంధ్ర ముఖ్యమంత్రి బి గోపాలరెడ్డి జూన్ నాలుగు ఐదు తేదీలలో ఇక్కడ జరుగబోయే ఆంధ్ర రాష్ట్ర కుండ్ల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయగలరు. ఈ ప్రదర్శనోత్సవంలో కేంద్ర ఆహార ఉపమంత్రి కృష్ణప్పగారు కూడా పాల్గొనగలరు. (యు పి ఐ)

భారత జాతీయ మ్యూజియం

ప్రధాని నెహ్రూచే శంకుస్థాపన

న్యూఢిల్లీ, మే 10

రాష్ట్రపతి భవనాన్ని ఇండియా గేట్‌కలిపే సెంట్రల్‌విస్టా వెస్ట్ స్కూల్‌లో భారత జాతీయ మ్యూజియం నిర్మాణానికి ప్రధాని నెహ్రూ నేడు శంకుస్థాపనకు చేశాడు.

ఈ సందర్భంలో సంక్షిప్తంగా మాట్లాడుతూ శ్రీ నెహ్రూ మ్యూజియము మనుష్యుడు ఎండ్ల తరబడిగా తన జీవనవిధానంలో సాధించిన అభివృద్ధికి దర్పణంగా ఉండాలని దేశపు విద్యా విజ్ఞానాలకు ఇది భాగంగా ఉండవలెనని అన్నారు.

ఢిల్లీలో నిర్మింపబోయే మ్యూజియం ఒక్కదానితోనేసరిపోదు. ఇట్టివి దేశమంతా ఎన్నో నిర్మింపబడాలని అప్పుడే కోట్లకొలదిగా గల మన ప్రజలాభం పొంద గలుగుతుంది అని అన్నారు వీరు. మ్యూజియంలు ప్రజలలో విద్యాభివృద్ధికి ఒక సాధనగా ఉపయోగపడాలని మానవ అభివృద్ధి చరిత్రను ముందు తరాలవారు వీటిని గ్రహించగలుగాలని శ్రీ నెహ్రూ అభిప్రాయ పడినారు.

కేంద్ర విద్యామంత్రి మౌలానా ఆజాద్ ఈ శంకుస్థాపన కార్యానికి అధ్యక్షత వహించారు. ఇది నిర్మింపబడినతర్వాత గతపు విజ్ఞాన పాత్రమైన రక్షణనిగాను మన భవిష్యత్తుకు మార్గదర్శకంగాను తోడ్పడగలదని అన్నారు ఆజాద్.

ఇతర పిల్లలతో ప్రిన్స్ ఛార్లెస్

స్వేచ్ఛగా ఆడుకోవాలని ఎలిజబెత్ రాణి నిర్ణయం

లండన్, మే 11

బ్రిటిష్ రాణి ఆరేండ్ల కుమారుడు ప్రిన్సు చార్లెస్ ఇకనుండి ఇతర పిల్లలతో పనిచేస్తూ ఆడుకోవలసిఉంది.

అతని తల్లి-దండ్రులయిన ఎలిజబెత్ రాణి, డ్యూక్ ఆఫ్ ఎడింబరోలు ప్రిన్స్‌చార్లస్ ఆతనివయసులోని బాల బాలికలతో స్వేచ్ఛగా కలసి తిరగడానికి ఇష్టపడుతున్నారని తెలియవచ్చినది.

బ్రిటిష్ వార్తాపత్రికలకు పంపించిన ఒకలేఖలో వారు యువరాజు భవిష్యత్ విద్యపై తమఅభిప్రాయాన్ని తెలిపారు.

కాని ఎక్కువ పబ్లిసిటీఇచ్చి అతనిని కలతపెట్టరాదని వారు భావిస్తున్నారు.

ఆదివారంనాడు పాక్ ప్రధాని ఆగమనం

కాశ్మీరు చర్చల నిమిత్తం

న్యూఢిల్లీ, మే 12

పాకిస్థాన్ ప్రధాని మహ్మద్ అలీ భారతప్రధాని నెహ్రూతో సంప్రదింపుల నిమిత్తం ఆదివారంనాడు రానున్నట్లు నేడు విదేశాంగశాఖ సమాచారం అందింది. ఆయన ఆదివారం వచ్చి ఢిల్లీలో మూడు నాలుగు రోజులుంటారు.

మహ్మదలీతోపాటు హోం వ్యవహారాల మంత్రి ఇస్కందర్ మిర్జా, మంత్రివర్గ కార్యదర్శి అజీజ్ అహ్మద్, కాశ్మీర్ వ్యవహారాలశాఖ డిప్యూటీ కార్యదర్శి అక్తర్ అహ్మద్, ప్రయివేటు కార్యదర్శి డబ్ల్యు బి భాకరీ, పాక్ సంయుక్త రాష్ట్ర ప్రతినిధి ఎఫ్ జి డగ్లస్‌లు కూడా వస్తున్నారు. (యు పి ఐ)

శ్రీమాలి

కొత్తఢిల్లీ, మే 13

డాక్టర్ కాలూలాల్ శ్రీమాలి ఎం పి ని డిప్యూటీ మంత్రిగా ప్రధాని నలహాపై భారతాధ్యక్షుడు నియమించారు.

నేపాల్ సంఘటన

భారత ఆక్షేపణకు పాకిస్థాన్ సమాధానం

కొత్తఢిల్లీ, మే 12

పాకిస్థాన్ సరిహద్దు పోలీసు 12 మంది భారతీయుల కాల్చి చంపిన నేపాల్ సంఘటనపుసూర్చి భారత ప్రభుత్వం తెలియచేసిన ఆక్షేపణకు పాక్ ప్రభుత్వం నుండి సమాధానం వచ్చినదని తెలుస్తున్నది.

కరాచీ వార్తలుపాకిస్థాన్ ప్రభుత్వం ఇర్వురే తీసంఘటనపుసూర్చి ఎట్టి అభిప్రాయాన్ని వెల్లడించుటకు నిలుచేదని సమీప పరిశీలకుల దర్యాప్తు అందాలని తెలిసినదని సూచిస్తున్నవి.

ఆదివారంనాడు కాశ్మీర్ సమస్యపై ఉభయ దేశాల ప్రధానులు సంప్రదింపులు జరిపినప్పుడు ఈ సంఘటన కూడా చర్చకు రాగలదు.

మహాత్మా గాంధీ స్మారక వైద్య కళాశాల

బొంబాయి, మే 12

బొంబాయి ప్రదేశ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎస్ కె పాటిల్ మహాత్మా గాంధీ మెమోరియల్ మీద్వల్ కళాశాల నిర్వహించే జనరల్ ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేయగలరు. శ్రీపాటిల్ తమ అధికారవ్యవధిని ముగించుకొని వచ్చిన తర్వాత ఈ ప్రారంభోత్సవం జరుగుతుంది. ఈ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కార్యకర్తలు శ్రీ పాటిల్‌ను నేడు కలసి ప్రారంభోత్సవం చేయడానికి అంగీకరించవలసినదిగా కోరారు.

మాధవన్ నాయర్

మద్రాస్, మే 12

బరంపురంనుండి ఇక్కడికి వచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె సి మాధవన్ నాయర్ వెంటనే పాండిచెరికి అక్కడి పరిస్థితుల పరిశీలనకై వెళ్ళారు. " పాండిచేరి మునిసిపల్ కౌన్సిల్కు మరియు ఆ రాష్ట్ర అసెంబ్లీకి త్వరలో ఎన్నికలు జరుగనున్నవి. నాయర్ పాండిచెరిలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపగలరు. (యు-పి-ఐ)

తుంగ కాల్వల ద్వారా నీటి సప్లయి

మైసూర్ మంత్రి వివరణ

బెంగుళూరు, మే 12

బాగాలె సువ్వభాగంలో తుంగ ఎడమ కాల్వతుండి 63 మైళ్ళ వరకు అనగా హెన్నుతివరకు నీరు వదలబడగలదని మైసూరు రెవెన్యూమంత్రి శ్రీ కె నంజప్ప అన్నారు ఈ నీటితో 16500 ఎకరాలసాగుబడి జరుగగలదు

మరికొద్దిగా 15 మైళ్ళవరకు జరిగే నీటిసప్లయివల్ల 2500 ఎకరాల సాగుబడి సాధ్యమౌతుంది -

భద్రాప్రాజెక్టుకోసం 17 5 కోట్లు ఖర్చవుతుందనీ ఇప్పటికి 363 లక్షలు ఖర్చయిందనీ యీయేడుమరో మూడు కోట్లు ఖర్చుపెడతారనీకూడా ఆయన తెలిపారు

సర్వోదయ సమాజ సాధన

ఎ ఐ సి సి తీర్మానం దోహదంచేస్తుందని వినోబాజీ

బరంపురం, మే 12

ఎ ఐ సి సి సమావేశంలో ఆమోదించబడిన తీర్మానం చాల పురోగామిగా ఉన్నదనీ, దానిని సక్రమంగా అమలుజరిపితే సర్వోదయ సమాజాన్ని నిర్మాణంచేయడానికి దోహదం చేస్తుందని ఆచార్య వినోబాభావే అన్నారు

మొన్నజరిగిన పూర్తయిన ఎ ఐ సి సి సమావేశంపై తన అభిప్రాయాన్ని ప్రార్థన సమావేశంలో వినోబాజీ వెలిబుచ్చారు గ్రామ పరిశ్రమ కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం, నిర్మాణ కార్యక్రమంపై శ్రద్ధవలన కాంగ్రెసు భూదానయజ్ఞంవిషయమై తనవైఖరిని స్పష్టంచేసింది

ఎ ఐ సి సి తీర్మానాలవలన ప్రజలు తగినంత లాభంపొందగలరని, ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణకృషి చేస్తున్నందుకు కాంగ్రెసువిజ్ఞప్తిని తాను ఆమోదించానని ఆయనన్నారు సంకుచితత్వభావాలు తగులుకుర్చిన్నని "ఇజా"ల కాలూకు భావాల్ని పరిగ్రహించడానికిగాను తెరచిఉంచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

(యు పి ఐ)

"భారతీయ గ్రామం"

షమీరుపేట కమ్యూనిటీ జీవితంపై గ్రంథ ప్రచురణ

న్యూయార్క్, మే 12

ఇండియాలోని షమీర్ పేట కమ్యూనిటీజీవితాన్ని వివరించే ఒక సూతనగ్రంథాన్ని కార్నెల్ విశ్వవిద్యాలయం నిన్న ప్రచురించినది "భారతీయగ్రామం" అన శీర్షికగల ఈగ్రంథాన్ని శ్రీ ఎస్ సి దూబే వ్రాయగా మోరిస్ ఎడ్వర్డ్ జడ్లర్ సంపాదకత్వం వహించారు

లింగంపల్లి బ్రాంచ్ రోడ్స్

(కాచీగూడా) పద్ధ 13 వ తేదీన బర్మా షెల్ డీలర్లు కాయిబాల్ అండ్ సన్స్‌వారు బంకు ఎర్పాటుచేస్తున్నసందర్భంగా సాయంత్రం విందు జరుపబడగలదు బంకును డివిజనల్ మేనేజర్ పి వి మేనాడ్డు ప్రారంభిస్తారు

అతనికి కావాలిట
JB
జే. బి.
గ్లూకోస్ బిస్కట్
తయారు చేయువారు
జే. బి. మంగారాం
అండ్ కం
హైదరాబాద్-(దక్కన్)

సూర్యోదయం, మే 12 వ తేది
వ 12-50 పూపా 11-48
వ సా 4 0 మొ 5 41 క

అద్వంద్వం

పాశ్చాత్య తత్వం

మనకు వచ్చి పడిన తర్వాత, దాని వలన రించి, కొందరు కేవలం శ్రమ జీవులు గానూ కొందరు బుద్ధి జీవులు గానూ వుండిపోవలె ననే భావన కలిగింది ఇట్టి విభాగము అత్యంత అపాయకరమైనది ఒక్క క్షణం అటువంటి సామాజిక నిర్మాణం వుండరాదని మనం నిర్ణయించుకోవలెను

ధనము మనలను కాపాడగల వస్తువు అని భావించడం భ్రమ మనలను రక్షించేది గుణరాశి అందువల్ల దానిని పెంపు జేయుము కాని గుణమునువృద్ధిజేయక మనము ఈ రోజులలో ధన సంగ్రహం జేస్తున్నాము, కాని ఇది మనకు ధనము కాదు, నిజంగా నిధనము ధనమును వితరణ జేసే వాడే సుఖ పురుషుడు

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
1955 మే 13
శుక్రవారము

హైదరాబాద్ కాంగ్రెస్

హైదరాబాద్ ప్రదేశ కాంగ్రెస్ లో అంతర్విభేదాలేర్పడిన కారణాన కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం కల్పించుకోవలసివచ్చింది. ఉన్నవి లేనివి అన్నీ కల్పించి యితరులపై నేరారోపణ గావించుటే తమ వృత్తిగా పెట్టుకున్న పెద్ద మనుష్యులు కొందరున్నారు తాము లేని ప్రపంచాన్నే గుర్తించబోరు ఆ మహాశయులు అట్టి వారి అభ్యర్థి అధ్యక్ష యెన్నికలో ఓడిపోవుట వారు సహించరాని విషయమై పోయింది వారు చెప్పే విషయాల నిజానిజాలను కనుగొనుటకై శ్రీ మాధవన్ నాయర్ వచ్చియుండిరి కాని వారు వచ్చేవరకు అంతకు మించి అధిక ప్రాముఖ్యముగల సమస్యతయారైంది మంత్రివర్గ పునాదులు కదలుట ప్రారంభమైంది తాత్కాలికంగా దాన్ని నిలిపి వారు ఢిల్లీ వెళ్ళిరి

సమస్యలన్నింటిని కూలంకషంగా విచారించి పరిష్కారం చేయుట మేలని భావించి హైకమాండ్ వారు హైదరాబాద్ నాయకులను ఢిల్లీ రప్పించుకొనిరి ఆహ్వానం అందినవారు లేనివారు ఢిల్లీ చేరుకొనిరి అచ్చట జరిగిన వ్యవహారాలు గుప్తంగానే యున్నవి అట్లుండుటే మేలు గావచ్చును కాని వీరందరు తిరిగి హైదరాబాద్ చేరకముందే స్థానిక పత్రికలలో ప్రచారాలు ప్రారంభమైనవి ముఖ్య మంత్రి గారికి తమ యిష్టంవచ్చినట్లు వ్యవహరించే స్వేచ్ఛ యివ్వబడినట్లు వార్తలు వెల్వడినవి ఇట్టి స్వేచ్ఛ వారికి ఎల్లప్పుడూ వుంది ఉండాల్సిందే. దాన్ని వీరు చెలాయిస్తూ నే యున్నారు దాన్ని బడయుటకై వారు ఢిల్లీ వెళ్ళే అవసరమే లేకుండెను.

మంత్రివర్గ వ్యవహారాలలో ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రదేశ కాంగ్రెస్ వ్యవహారాలలో ముఖ్య మంత్రి గారు జోక్యం కల్పించుకోరాదనే తీర్పు (అది వాస్తవమైనచో) వింతను కల్పించక మానదు దేనికదే వేర్వేరుగా వ్యవహరిస్తే కాంగ్రెస్ సంస్థ ఉనికికే భంగం వాటిల్లవచ్చును రానున్న యెన్నికలలో కూడ కాంగ్రెస్ అభ్యర్థులు మంత్రి వర్గ అభ్యర్థులు వేర్వేరుగా ఒండొరులతో పోటీ చేస్తారా? ఈ విషయాన్ని కేంద్ర కాంగ్రెస్ వారే తీర్చవలసియుండును

ఇంతవరకు ప్రదేశ కాంగ్రెస్ మంత్రి వర్గ వ్యవహారాలలో జోక్యం కల్పించుకున్న సంఘటన ఒక్కటీ వినరాలేదు. కాని కొందరు మంత్రులు ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులను సామాన్య ప్రజలకన్న తృణ ప్రాయంగా భావించి వారి వెనుక సిగిడిని తగిలించి జవాబుల చెప్పుడని కోరినట్లు కొన్ని పత్రికలు ప్రకటించినవి అవి ఖండింపబడలేదు తాము కోరిన కార్యదర్శిని నియమించవలెనని ముఖ్య మంత్రి గారికి నాయకత్వం వహిస్తున్నామని చెప్పుకొనువారు [ముఖ్య మంత్రి గారా విషయాన్ని కాదనుట లేదు] కోరుచున్నారు అదే విధంగా కొందరు మంత్రుల నియామకం జరగాలని అధ్యక్షులు కోరితే అది పొరపాటెట్లగునో తెలియ వచ్చుట లేదు ఏ ప్రదేశ్‌లో లేక కాంగ్రెస్ నియమావళికి వ్యతిరేకంగా నాల్గవ కార్యదర్శిని నియమించుటతో పాటు మరి యిరువురు మంత్రుల నేల నియమించరాదో ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షులు హాయిదరాబాదు చేరకముందే యీవిధంగా జరిగిన ప్రచారం నైజాన్ని కప్పిపుచ్చుచున్నట్లు స్పష్టమగుచున్నది.

ముస్తాజరు ఔదార్యం

పోచంపల్లి, మే 12

పోచంపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో కల్లంగడి అక్కరలేదని నిర్ణయించుకున్నందుకు ముస్తాజర్ శ్రీ లక్ష్మీ నరసింహారావుగారు తమ మామూలు మదులుకోడానికి తమ నిశ్చయాన్ని ప్రభుత్వానికి తెలియబరిచారు

ప్రజాభిప్రాయానుసారంగా కల్లు కంట్రాక్టు వదులుకోదలిచిన మొట్ట మొదటి ముస్తాజరు వీరే

ఐసెన్ హోవర్ రిటైరవుతాడా?

వాషింగ్టన్, మే 12

రిపబ్లికన్ సెనెటర్ మార్గరెట్ స్మిత్ పార్టీ నుహిళల జాతీయ మహాసభలో ప్రసంగిస్తూ ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ 1956 తరువాత రిటైరుకావాలనుకున్నారని తనకు నమ్మకం కల్గిన దన్నది

పాక్ అఫాన్ సాన్నాలకు అమెరికా హితవు

తొందరపడక తమనిర్ణయాలను పునరాలోచించుకోవలసిందని

వాషింగ్టన్, మే 12

అఫ్గానిస్థాన్‌తో రాయబార సంబంధాలను మే 15 నుండి తెగ త్రెంపులు చేసుకోడానికి పాక్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించుకోవలసిందిగా, అమెరికా పాక్ ప్రధాని సుహ్రవర్దీని కోరినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది

మార్చి 20 వ కాబూల్‌లో పాక్ రాయబార కార్యాలయంపై జరిగిన దాడివల్ల అఫ్గాన్ ప్రభుత్వం క్షమాపణ చెప్పుకోకపోతే మే 15 నుండి రాయబార సంబంధాల తెగ త్రెంపులకు అవసరమైతే తీవ్రచర్యలకు పాక్ ప్రభుత్వం నిశ్చయించుకున్న విషయం పాక్ తెలిపినదే గృహమంత్రి ఇస్కందర్ మిర్జా అఫ్గానిస్థాన్‌తో యుద్ధానికైనా సిద్ధమేనని ప్రకటనలు చేస్తున్నారు కూడా

పాక్ అఫాన్ వివాదంపై అమెరికా అభిప్రాయాలను కరాచీలోని అమెరికా రాయబారి హోరేస్ హీల్డ్రెత్ పాక్ ప్రధానికి తెలియజేసారు ఈ లోగా అఫ్గానిస్థాన్‌లోని అమెరికా రాయబారి అంబస్ బార్డు పాకిస్థాన్‌పట్ల తొందరపడి ముందుగా ఎచర్య తీసుకోవలదని అఫ్గన్ అధికారులను హెచ్చరించాడు.

ఏదైనా ముస్లిం రాజ్యం,ముఖ్యంగా ఇరాక్, పాక్ అఫ్గాన్ వివాదంలో మధ్యవర్తిత్వం నడుపగలదని అమెరికా ఆశిస్తున్నది కాని యీ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి ఈజిప్టు సూచనను పాకిస్థాన్ అంగీకరించినట్లు సమ్మానిస్థాన్ సమన్యమాత్రం మధ్యవర్తిత్వ తర్పనీయాంశాల్లో చేర్చకూడదని పాకిస్థాన్ యీజిప్టును కోరినట్లు కూడా తెలుస్తున్నది

(యు పి ఐ)

భారతీయులకు ఇటలీ స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ మే 12

వ్యవసాయం, ఇంజనీరింగ్, టెక్నాలజీ, సైన్సు కళల మున్నగు వివయాల్లో అభివృద్ధికరమైన పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణను పొందగోరిన భారతీయుల నిమిత్తం ఇటలీ ప్రభుత్వం మూడు స్కాలర్ షిప్పులు ఏర్పాటు చేసింది కళాకారులు కూడా యీ స్కాలర్ షిప్పులకు అర్హులే

అంతర్జాతీయ సహకారాభివృద్ధికి దనిదేయడానికి వీలుగల అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది అభ్యర్థులు ఇటలీభాష నేర్చియుంటే మంచిది లేదా ఫ్రెంచిభాష వచ్చిన వారికి కూడా ప్రాముఖ్యం యివ్వబడగలదు

ఈ స్కాలర్‌షిప్ విలువ 50 వేల లైర్ (దాదాపు నెలకు 382 రూపాయలు) దీనికితోడు ఎన్నికైన అభ్యర్థులకు ఇటలీలో ఖర్చుల నిమిత్తం విడిగా 10 వేల లైర్ (దాదాపు 78 రూపాయలు) ఇవ్వబడుతాయి వీరు కట్టవలసినచ్చే విశ్వవిద్యాలయ వేతనాలుకూడా తిరిగి యిచ్చివేయబడగలవు సెకండ్ క్లాస్ నౌకాయానపు రాకపోకల ఖర్చులు భారతప్రభుత్వంభరిస్తుంది (యు పి ఐ)

హరిద్వార్ దేవాలయానికి విగ్రహాలు

మద్రాసు, మే 12

హరిద్వార్ దేవాలయంలో ప్రతిష్ఠించడానికై 'అయ్యప్ప', శివ, విష్ణు, పార్వతి, లక్ష్మి, గణేశ విగ్రహాలు దయారుతైకు చెందిన స్వామీ విశ్వాచనానంద నాయకత్వంలోగల యాత్రికుల బట్టుచే యీక్కడికి తీసుకొని రాబడినవి, ఈ విగ్రహాలు జి టి ఎక్స్‌ప్రెస్‌లో హరిద్వార్‌కు వెళ్ళినవి

దైవ విగ్రహంపై అత్యాచారం

బెంగుళూరు, మే 12

అర్సికెరేవద్దగల మాలికాల్ తిరుపతి కొండ మీద ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహంకళ్ళు పీకి, ప్రక్కలు, ముక్కు ఎవరోదుండగులు కోసివేశారు ఈ దేవాలయంలో ప్రతి పనివారం మాత్రమే భక్తులు పూజలు చేస్తుంటారు

నక్కగుంటలో 10 ఏండ్ల నివాసం

అకనాగాం, మే 12

కేకిటుకు గో యాఅనే ఒక కొరియావాని 1945 లో జపానువారిచే పట్టుబడి పసిఫిక్ ద్వీపానికి పంపించబడినాడు. అతడు అప్పటినుండి నేటివరకు నక్కగుంటలో దాగి ఉండి ఎవరితోనూ ఒక్క మాటకూడ మాట్లాడలేదు

అతనిగృహం కొరియాలోని ఒక గ్రామంలోఉంది అతనికి భార్య, ఒక కుమారుడుకూడ ఉన్నారు వారిని కనుగొన కలిగితే ఈ ద్వీపానికి తీసుకొని రావచ్చునాఅని ఇటీవలే కనుగొన్న ద్వీపవాసులిద్దరు అడిగారు

మరి 22 గురు అకాలీల అరెస్టు

144 వ సెక్షన్‌ను ఉల్లంఘించిన నేరం

అమృతసర్, మే 12

పంజాబీ సభ సందర్భంలో నిషేధాలు చేయరాదని విధింపబడిన నిషేధాన్ని ధిక్కరించినందులకు 22 గురు అకాలీలను నిన్న యిక్కడ అరెస్టు చేశారు వారిలో 16 గురు నిన్న సాయంత్రం ఈ నిషేధాజ్ఞను ఉల్లంఘించారు

ఆంధ్ర మంత్రివర్గ విస్తరణ

వాల్తేరులో గవర్నరుతో ముఖ్యమంత్రి సమావేశం

కర్నూలు, మే 12

ఆంధ్ర మంత్రివర్గ విస్తరణ విషయమై ప్రకటన నేడో రేపో వెలువడగలదని భావించబడుతున్నది

చాల రోజులనుండి జరుగుతుందని భావించబడుతూవచ్చిన ఈ విస్తరణ విషయమై బరంపురంలో ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గంతో సంప్రతించారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి గారలు బరంపురంనుండి తిరిగివస్తూ నేడు వాల్తేరులో ఆగి గవర్నరు త్రివేదిని కలుసుకోవడానికి ఎక్కువప్రాధాన్యం యివ్వబడుతున్నది

మంత్రివర్గ విస్తరణ ఎవిధంగా జరుగుతుందో పూర్తి వివరాలను ఈ వర్గాలు పేర్కొనకపోయినా స్వర్గీయ పీరుకొండ రామారావుగారి స్థానము వెంటనే పూరింపబడునని ఒకరిద్దరు మంత్రులు నియమించబడవచ్చునని సూచిస్తున్నారు

స్వర్గీయ రామారావుగారి స్థానంలో రద్దయిన ఆంధ్ర కృషికార్ లోక్ పార్టీ అధ్యక్షులైన శ్రీ కంసల ఓబులరెడ్డి గారి నియామకం తథ్యమని చెప్పబడుతున్నది రెండవస్థానం శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి జి ఎస్. వెంకటరామారెడ్డిగారలలో ఒకరికి యివ్వబడునని భావించ బడుతున్నది ఈ సందర్భములో ఎవరికైన కుహిళకు మంత్రిగా పదవిఏర్పాటుచేయడంకూడా జరుగవచ్చునని విజయవాడనుండి వార్త మొత్తానికి ఆంధ్రమంత్రివర్గ విస్తరణకు హైకమాండు అంగీకరించినదనికూడా తెలుస్తున్నది

మద్రాస్ రాష్ట్రంతో సరిహద్దు సమస్య

పరిష్కారానికి ఆంధ్రప్రభుత్వ చర్యలు

తిరుపతి, మే 12

మద్రాసురాష్ట్రంతో సరిహద్దుతగాదాన్ని పరిష్కరించడానికి ఆంధ్రప్రభుత్వము అన్నివిధాల చర్యలూ తైకొనాలని నిర్ణయించింది

చిత్తూరుజిల్లా కలక్టర్ శ్రీ ఎన్. యాగానంద్ త్వరలో ఈ సందర్భంలో కర్నాటకవద్దగల సరిహద్దు ప్రాంతాలలో పర్యటిస్తారు

ముఖ్యమంత్రి శ్రీ బెజవాడగోపాలరెడ్డిగారు మే 17నుండి 23వ తేదీవరకు తిరుపతిలోనే వుంటారు ఆ సమయంలో ఆయన కలక్టర్‌తో సరిహద్దు సమస్యలతో సహా జిల్లా సమస్యల్ని చర్చిస్తారు

పర్కాల తాలూకా రివిజన్ బందోబస్తు

కిలానర్లపై నేరారోపణ

వరంగల్, మే 12

పర్కాలతాలూకాలోని పోలీసుల కంతకం కమిటీ సభ్యుడు శ్రీ వైనారాయణ యిట్లు వాస్తున్నారు -

వరంగల్ తాలూకా గ్రామాలలో జరిగిన రివిజన్ బందోబస్తు జరుగుతున్నది కిలానర్లు పొలి నంబర్లు చేయగలరని నంబరు ఒక్కంటికి రూ॥ 15 చొప్పున వసూలు చేయుచున్నారు ప్రజలు ఎల్లప్పుడు నడిచే దారులు విడచిపెట్టి నేరే తరీనంబర్లలోనుండి దారికి రెండు గొలుసులవరకు మేకులు వేయించటం ధూస్వామియండి కొంత లంచము పచ్చినట్టయితే తీసివేయుట, ప్రజలు కొన్ని సంవత్సరముల నుండి నడచు దారులు పట్టాదారునివద్ద కొంత లంచము పుచ్చుకొని దారులను మూసి వేయడము, హరిజనులకు గవర్నమెంటు భూములు అనగా బరంబోకు, భాగిజాత హరిజనులపేరతహశీలులోలాలుపుకొన్నవారు పడుతుండగా తాము పట్టాఇవ్వగలమని చెప్పుకు డబ్బువసూలు చేయుట జరుగుతున్నది వీరి హరిజనులపేర కార్యాలయ నడచు వారి కబ్జాలో నున్న భూములను నమీప మలోనున్న పట్టాదారునికి కలపికొంత డబ్బు వసూలు చేసుకుంటున్నారు

ఎకరము ఒక్కంటికి రెండురూపాయ లచొప్పున వసూలు చేస్తున్నారు ఒకవేళ యెవరైన ఇవ్వకుంటే అతని నంబర్లు ఇంచరాయిలో పెట్టగలము లేదా, ధారా ఎక్కువ జేయగలము ఈదెబ్బ 30 సంవత్సరములు యుండగలదని బెదరించుటము జర్గుచున్నది మెట్టుపల్లి గ్రామములో పెట్టిచాకిరి చేయనందులకు హరిజనుల కబ్జాలో నున్న లావుపాటి భూములు ఇతరులకు కలిపి మేకులువేయించినారు చెరువు క్రింద నున్న తరి భూములు పికలలో పెట్టగలమని బెదరించినారు ఈసంగతి పెద్దదుగారితో చెప్పగా వారు చూచి పోయినారు పోయిన తర్వాత హరిజనుల ఇండ్లలోనున్న చింతచెట్లను కొట్టి మేకులు చేయించుకొనుచు బెదరించుచుయుంటే పేదపోయి అడగగా చింతచెట్లు కొట్టుట మిలిపినారు హరిజనులు పెద్దదుగారితో తమపైన పికాయతు చేసినారని కోపంతో హరిజనులను దెబ్బలుకొట్టినారు మొత్తం హరిజనులు పెట్టిచాకిరి బందుచేసినారు

ప్రతాపరెడ్డి కిలానర్లు మొత్తము కాలాకాలో కొన్ని లక్షల రూపాయలు వసూలుఅయినవి ప్రస్తుతము చేస్తూనేయున్నారు చేసు పెద్దదుగారితో కలసి తాలూకా విషయాలు మాట్లాడిచెప్పినాను కాని మార్పులు లేనిజర్గుతుంటేదు ఇన్స్పెక్టరుగారితో జటువంటి పనులు ఎందులకుచేస్తున్నారని అడగ్గా "ఏ బందోబస్తుకు లక్కీరుకై అమారి హోత్ కి కాంపై" అని అన్నాడు ఇకా వాయువత్రికలువచ్చిన తర్వాత తెలువగలదన్నాడు మొత్తం తాలూకా గ్రామాలు పై అధికారులు పర్యటించి వీరలుచేసిన అక్రమాలు అరికట్టుకు మెట్టుపల్లి గ్రామములో జర్పిన దౌర్జన్యము విచారించి వారలపైన గట్టి చర్య తీసుకోగలరని ఆశిస్తాము

ఆంధ్రలో నూతన రైలుమార్గాలు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చ సంకల్పం

కర్నూలు, మే 12

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలములో ఆంధ్రలో మూడు క్రొత్త రైలుమార్గాల్ని చేయాలని ఆంధ్రప్రభుత్వం సంకల్పించినది

అవి (1) మైదుకూరు, కడపమీదుగా నంద్యాలనుండి కడపకు (2) మైదుకూరునుండి నెల్లూరుకు (3) విశాఖపట్నంనుండి భద్రాచలం మీదుగా కొత్తగూడెంకు

రాష్ట్రంలో రైల్వేల విస్తరణకు ఈ రైలు లైనుల్ని ఆంధ్రప్రభుత్వము ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికికేంద్రప్రభుత్వానికిసూచించినది

ఈశాన్య (మద్రాసు- కలకత్తా) మెయిన్ లైనును గుంటూరు, కాకినాడల మీదుగా తరలించడానికి రైల్వేలోడ్డు యివ్వటికే ఆలోచిస్తున్నది-

పాట్నా హైకోర్టు జడ్జీలు

న్యూఢిల్లీ మే 12

అడ్వొకేట్ శ్రీ రాజేశ్వర్ ప్రసాద్, జిల్లాసెషన్స్‌జడ్జి, శ్రీ కన్నయ్యసింగ్ అను పాట్నా హైకోర్టు జడ్జీలుగా రాష్ట్రపతి నియమించారు

అవినీతి నిరోధక చట్టం

సవరణకై ప్రజాభిప్రాయ సేకరణ

హైదరాబాద్, మే 12

1947 మార్చి 11వ తేదీన అమలులోకి వచ్చిన 1947 సంవత్సరపు అవినీతి నిరోధకచట్టం ఉద్దేశం ఇండియన్ పీనల్‌కోడ్‌యొక్క 9వ అధ్యాయంలో ఏర్పాటుచేయబడిన దానికంటె ఇంకాఎక్కువ సమర్థవంతంగా లంచగొండితనమును అవినీతిని అరికట్టడమే

మొదటిసారి చట్టం మూడేండ్లవరకు అమలులో ఉండగలదని భావించబడినప్పటికీ అప్పుడప్పుడు పొడిగింపబడుతూవచ్చింది అయినా అదిఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది

1952 సంవత్సరపు క్రిమినల్‌లా (సవరణ) చట్టం లంచగొండితనం, అవినీతికి సంబంధించిన కేసులను త్వరగా విచారణ జరుపడానికి, అట్టికేసులను విచారించేందుకు ప్రత్యేకజడ్జీలను నియమించడానికి అవకాశాలు కల్పిస్తూ లంచము స్థిరమైన నేరమని ప్రస్తావించి, తద్వారా క్షమాపణ విషయాలోకొన్నిఎర్పాట్లు ఉన్నప్పటికీ, లంచం ఇచ్చేవారు స్వాధీనం ఇవ్వడానికి ముందుకు రాకుండా ఆటంకపరచినది

అంతేగాక ఈచట్టంలోని 5వ సెక్షనుయొక్క 2వ ఉపసెక్షన్ 5 క్రిందచైల్డు శిక్ష, జార్మానా మొదలగు శిక్షలువిధింపబడినప్పటికీ లంచములు తీసుకొనడం ద్వారా పెద్దధనమును సంపాదించినట్టి అధికారులు ఇంకాలంచములు తీసుకొనడం మానుటలేదని ప్రత్యక్షాధారముద్వారా తెలుస్తున్నది కాబట్టి లంచగొండితనమును, అవినీతినిఇంకా సమర్థవంతంగా నిరోధించేందుకై ఇంకా తనునిరోధకచర్యలు గైకొనడం అవసరమవుతున్నది

ఆంధ్రలో మరో ఇంజనీరింగ్ కళాశాల

నెలకొల్పడానికి ఆంధ్రవిశ్వ విద్యాలయ ఆమోదం

విశాఖపట్నం, మే 12

మరో ఇంజనీరింగ్ కళాశాలను వచ్చే జూలైనుండి ప్రారంభించడానికి ఆంధ్రప్రభుత్వ విజ్ఞప్తిపై ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆమోదించినది

వసతిగృహాలు, హాస్టలు ఏర్పాటు మున్నగు వాటన్నిటికి ప్రభుత్వం తన మొత్తాన్ని మంజూరుచేసే షరతుపై విశ్వవిద్యాలయ సెనేట్ ప్రభుత్వ కోరికను ఆమోదించినది

నందికొండప్రాజక్టును అమలు జరుపడానికి ఇంజనీర్ల కొరత ఉన్నందున సెనేట్ ఎల్ సి ఇ, కోర్సును రెండు సంవత్సరాలకు తగ్గించడానికి అంగీకరించినది

ఇప్పటికి ఆంధ్రలో కాకినాడ, అనంతపురంలలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలున్నవి

ఆసియా రాజ్యాల సమావేశం

ఫిలిప్పైన్‌కూడ పాల్గొన్నవైనం

సిమ్లా, మే 12

ఆసియాదేశాల సమావేశం నిన్న మూడవరోజున జరిగినప్పుడు ఫిలిప్పైన్ మొదటిసారిగా పాల్గొన్నది దీనితో సమావేశంలో పాల్గొన్నదేశాలసంఖ్య 14కు పెరిగింది

మే 14తో అంతం కావలసియున్న ఈ సమావేశం మే 13తో పనిని పూర్తి చేస్తుంది

వధువు విషాదాంత మరణం

కంభకోణం, మే 12

గతరాత్రి పొలక్కరాయిలో కొన్ని విషాదపరిస్థితులలో తన వివాహానికి వెళుతున్న కలియమ్మ అనే యువతి మరణించినది

ఈ శాఖిక రోడ్డు ప్రక్కన ఒక గోడకు ఆనుకొని కూర్చుండి ఉండగా ఆమె తలిదండ్రులు తేలిసి తీసుకొని రావడానికి సమీపగలకొట్టుకు వెళ్ళారు అంతకుముందు రాత్రికురిసిన అధిక వర్షానికి చాల ఎక్కువగా నానియున్న ఆ గోడ అకస్మాత్తుగా కూలిపోయినది ఆగోడ క్రిందపడిన ఆమెను బయటకు తీసేసరికే ప్రాణంపోయింది

లేఖిణివాళి

నీటి కొరత తొలగించండి

ఆర్యా,

జనగాం తాలూకా కొన్నెగ్రామం పూర్వము రాజాసాంబాజీ బహద్దరుగారి జాగీరులోనుండెడు ఈగ్రామంలో మొదటినుండియు నీటికొరత యుండెడు నీటికొరత విషయమై రాజీగారి వద్ద మొరపెట్టుకొనగా 70 80సంవత్సరములక్రింద కండిపోయిన గోనెచెర్వు మరమ్మతు చేయించిపుంటిరి 17 - 18 సంవత్సరములనుండి నీటికొరత లేకుండెడు పశువులకు మరియు బట్టలుకుడుకుండి వసతిపుండెడు ఈ సంవత్సరము పెద్దవర్షములకరిని చెరువు కండి పడ్డది కండిపడుటవల్ల గ్రామ కాపులలో నీరులేక చాలకష్టము అవుతున్నది గ్రామములయందు రెండు ఫర్లాంగుల దూరాన పెద్ద కాపులలోకూడ నీటి కొరత అయినది వరగొండ్ల అతని బిడ్డ నుండి నీటికోసము లోతున నీరున్నందున ఎక్కడాక్కా కాపులోరకి వస్తపోయినది చెర్వు మరమ్మతుచేసే నిమిత్తము జనగాం తహశీల్దారు గారికి వరంగల్ జిల్లా కలెక్టరుగారికి మొరపెట్టుకున్నప్పటికిని వీరప్రజలయందు దయరాకపోయెను ప్రభుత్వమువారు వీరప్రజల మొరలాలించి కొన్నెగ్రామములోనున్న రెండుచెరువులనగా గొనె చెరువు పడమటి చెరువు కట్టలు పొట్టు మరమ్మతు చేయించినచో ప్రభుత్వమునకు లాభము వీరప్రజలకు సౌకర్యము కలుగును

4-5 55 ఇట్లు
కొన్నెగ్రామ రైతులు

రాయబారాధికారులుగానీగ్రోలు

ఐక్యరాజ్య నీగ్రో కాంగ్రెస్ మెమోరాండం సూచన

వాషింగ్టన్, మే 12

ఆసియా, ఆఫ్రికాదేశాల్లో అమెరికా రాయబార కార్యాలయాలందు సైనిక సాంస్కృతిక అధికారులుగా నీగ్రోలను నియమించ వలసిందని న్యూయార్క్ స్టేట్ డెమోక్రాటిక్ కాంగ్రెస్‌మెన్ అడం క్లేటన్ పవెల్ అధ్యక్షుడు ఐసెన్ హోవర్‌కు సూచించాడు

పవెల్ స్వయంగా నీగ్రో, తాను చేసిన సూచనను ఐసెన్‌హోవర్ అంగీకరించి యీ విషయమై ఆలోచించవలసిందిగా తన అసిస్టెంటుమాస్కెల్ రాబ్‌కు కోరినట్లుకూడా నిన్న ఎవెల్ తెలిపాడు-

ఉత్తమ హిందీ గ్రంథ ప్రచురణకు పంచవర్ష ప్రణాళిక లక్ష్యం, మే 12

యు. పి హిందీ సలహాసంఘము రెండురోజుల పాటు ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ అధ్యక్షతననమావేశమై 25 లక్షల ఖర్చుతో 5 సంవత్సరాల్లో 300 ఉత్తమ హిందీ గ్రంథాల ప్రచురణకు నిశ్చయించింది యు పి ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో హిందీ గ్రంథ ప్రచురణకు అతిరూపాయలు కేటాయించిందనీ అవసరమైతే మరి కొంత కేటాయింపునకు ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు

పిల్లల ఉత్సవంలో కుటీర పరిశ్రమల స్టాల్స్

హాయిద్రాబాద్, మే 12

ఉప్పల్ పిల్లలఉత్సవంలో వాణిజ్య పరిశ్రమల శాఖవారు కుటీర పరిశ్రమల అభివృద్ధికర పద్ధతులను గురించి ఒక ప్రదర్శనం ఎర్పాటు చేశారు నవారు నేత, చర్మ పరిశ్రమ, తాటిబెల్లం తయారీ మున్నగు పరిశ్రమలను గురించి తెలుపబడింది కుటీర పరిశ్రమల అమ్మకం డిపోకూడా ఒకస్టాలు ఏర్పాటు చేసింది.

ఈపిల్లల ఉత్సవానికి శ్రీ దేశముఖ్ విచ్చేసినప్పుడు కాటన్స్ పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ కె విద్యాసాగర్ యీ స్టాల్సును వారికి చూపించారు

ముషేడ్ టౌన్ మునిసిపాలిటీ

అధికారావరణలోపల స్థిరాస్తి మూరకంపై అస్తి విలువలో 2 శాతం చొప్పున పన్ను వసూలు చేయవలసిందిగా రాజప్రముఖ్ ఆదేశించారు ఈ ప్రకటన అధికార గజెట్టులో ప్రచురించబడిన నెలలోపల తమవారి ఇళ్ళల్లోకి వస్తుంది

నేటిరాత్రి 8 వ వారం నేటిరాత్రి

గురుదత్ వారి

మిస్టర్ అండ్ మిసెస్

“55”

ప్యాలెస్ టాకీస్

హైదరాబాదు

Trupix

దిల్‌షాద్ టాకీస్‌లో

ప్రత్యేక ఉదయపు ఆటలు

శుక్ర, శని, ఆదివారములు 13, 14 & 15 తేదీలలో

ఉ॥ 11—30 గం॥

భరణీ వారి

“చక్రపాణి” [తెలుగు]

దర్శకత్వము - రామకృష్ణ.

తా॥ భానుమతి, నాగేశ్వరరావు, రమణారెడ్డి, సి యస్ ఆర్.

నేటిరాత్రి నేటిరాత్రి

వినోద్ ఫిలిమ్స్ వారి

‘రాజ్‌కన్య’

రాయల్ మినర్వా క్రిష్ణ

హైదరాబాదు. సికింద్రాబాదు హైదరాబాదు.

Screen రాజశ్రీ రిలీజ్.

నేడే సా॥ 2-45 గం॥ గొప్ప విడుదల

విజయా వారి,

పాతాళభైరవి

తా॥ ఎన్ టి రామరావు, రేలంగి మాలతి, సి యస్. ఆర్

కమల్ టాకీస్ హైదరాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి

9 వ మహత్తర వారము.

ఫిలిమ్‌స్థాన్ వారి మ్యూజికల్ చిత్రము

“నాగిన్”

వైజయంతిమాల యొక్క గేవాకలర్స్ నృత్యములతో.

తా॥ వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, దేవన్, సుబారక్, క్రిష్ణకుమారి

దిల్‌షాద్ హైద్రాబాదు.

ఆటలు సమయములు 3-15, 6-15, 9-30 గం॥

నేటిరాత్రి 4 వ వారం నేటిరాత్రి

హిందూస్థాన్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

“జష్”

తారాగణం — వైజయంతిమాల, జానీవాల్కర్, ప్రాణ్, మురాద్, కుల్‌దీప్‌కార్.

అశోక్ & మనోహర్

హైదరాబాదు. సికింద్రాబాదు

8 వ సంయుక్త వారము

...సారథి చిత్రం...

రోజులు మారాయి

(తెలుగు)

తారలు - నాగేశ్వరరావు, సి యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి

రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 2 ఆటలు - 6-15, 9-30 గం॥

ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

[Cinema]

భూసారపరిరక్షణ ప్రణాళిక

రాష్ట్ర అటవీశాఖాధికారుల సమావేశం

ఉదకమండలం, మే 12

రాష్ట్ర అటవీశాఖ ప్రధానాధికారులు యిక్కడ సమావేశమై భూసార పరిరక్షణ ప్రణాళికల ప్రత్యేకాంశాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అట్టి ప్రణాళికలకు కేటాయించబడిన రు 45 కోట్లను ఎటిభరుగా సద్వినియోగం చేయాలి అనే విషయాలను పరిశీలించారు

కేంద్రప్రభుత్వ ఆహార, వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ భీడ్ అధ్యక్షతవహించారు

రు 45 కోట్లమొత్తం వచ్చేప్రణాళికా కాలములో రు 61 75 లక్షలఎకరాల భూమికి వర్తించేటట్లు వినియోగిస్తారు

(యు పి. ఐ)

పంజాబ్ మంత్రిపై ఆరోపణలు

సంప్రదింపులకు ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

చండీఘర్, మే 12

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ భీంసేన్ సాచర్ కాంగ్రెసు హైకమాండ్‌తో సంప్రతించడానికై నేడు ఐయిదేరి ఢిల్లీవెడుతున్నారు రాష్ట్రమంత్రి శ్రీలాల్‌జగత్ నారాయణ్‌పై చేయబడిన ఆరోపణల్ని సూచ్చి ఆయన కేంద్రంతో చర్చిస్తారు సంప్రతింపుల అనంతరం వారు అంతిమ నిర్ణయానికి వస్తారు

కొద్దిరోజులక్రితం ఆ మంత్రిపై ఆరోపణల్ని రికార్డుచేయడం పూర్తి అయిందని తాను పరీక్షిస్తున్నానని శ్రీ సాచార్ అన్నారు.

పందెపుగుర్రాన్ని కొన్న చర్చిల్

లండన్, మే 12

గ్రంథకర్త, చిత్రకారుడూ, మాజీ బ్రిటిష్ ప్రధాని అయిన సర్ విన్‌స్టన్ చర్చిల్ డెర్బీ తదితర పందెములతో గెలుపొందిన ఇంగ్లండులోని ప్రఖ్యాత గుర్రాన్ని కొన్నట్లు యిక్కడన తెలియవచ్చింది

80 ఎండ్ల వయస్సుగల సర్ చర్చిల్ గతమాసములో బ్రిటిష్ ప్రభుత్వాధిపత్యాన్ని సర్ ఆంథోనీ ఈడెన్‌కు అప్పగించి కార్టుబెల్‌లో నివసించు యింటికి 30 మైళ్ళదూరములోగల సరీవద్ద ఈ గుర్రంతో కాలంగడుపుతున్నారు

ఇంతకుముందు లిస్కీ వ్యాపారి జాకీడీవర్ వద్ద ఉంటుండే ఈగుర్రము యొక్క ఖరీదు తెలియజేయబడలేదు

సోషలిస్టువ్యవస్థ సమాజం

మద్రాసు, మే 12

ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోకమెహతా ఇక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ సోషలిజం అనే భావము భారత ప్రజలు ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు కానుగా అర్థం చేసుకోగలరని అన్నారు ఈ కష్టపిలో కాంగ్రెసు సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణాన్ని వాంఛిస్తున్నదన్నారు

శ్రీ అశోక్ మెహతా సోషలిస్టు వ్యవస్థ సమాజనిర్మాణంలో కాంగ్రెస్ పైఖరి మిశ్రిత ఆర్థిక వ్యవస్థలో ఉన్నదని అన్నారు కేవలం సోషలిస్టు వ్యవస్థ సమాజనిర్మాణములో మేము కావలసియున్న ఉత్తేజంకొరవడిందన్నారు

“పూర్వ ప్రెంచి ఇండియా ప్రాంతమైన మాహేలో వర్యజించి వచ్చిన శ్రీ అశోక్ మెహతా బొంబాయి మెయిల్‌లో బయలుదేరి బొంబాయి వెళ్ళారు

కాంగ్రెస్, సోషలిస్టుల విభేదం

కాంగ్రెసు క్రాండు సోషలిజానికి, సోషలిస్టుల సోషలిజానికి మధ్య గలవిభేదం విషయం ప్రస్తావించి కాంగ్రెసు డొమినియన్ స్థాయిని, సోషలిస్టులు పూర్ణస్వరాజ్యాన్ని కోరేక విభేదాన్ని కలిగివున్నదన్నారు

బరియా పైపు రైటర్ పై నెహ్రూ కన్నెర్ర

బరంపురం, మే 12

ప్రధాని నెహ్రూ ఒరియా పైపు రైటర్‌కి బోర్డుయెదల కాలక్షేప కనబరిచారు ఈ పైపురైటర్‌ను రూపొందించిన శ్రీ రంగనాథ మహాపాత్ర ఆ పైపురైటర్‌ను పండిట్ నెహ్రూకు చూపారు

ప్రధాని ఒరియా లిపిని ఒకకాగితం పై పైపుదేసి తనతోతీసుకొనివెళ్ళారు

మధ్యభారత్ మంత్రివర్గం

మార్పు సంకల్పించ బడలేదని ప్రకటన

ఇండోర్, మే 12

మధ్యభారత్ మంత్రివర్గంలో ఏవిధమైనమార్పు సంకల్పించబడలేదు గత వారంలో కాంగ్రెసు అధిష్టానవర్గంతో సంప్రతించివచ్చిన, ముఖ్యమంత్రి శ్రీ శాకత్‌మల్ జైనుడు పత్రికా విలేఖరులు కలుసుకొనగా ఈ విషయాన్ని ప్రకటించారు పోర్టుఫోలియోల పునర్విభజనమాత్రం ఈ మాసాంతంలో జరుగుతుందని తెలుస్తున్నది

(యు పి-ఐ)

వామ పక్షాలలో ఐక్యతా సాధన

శ్రీ హేమంత్‌కుమార్ బోస్ ప్రకటన

నాగపూర్, మే 12

పశ్చిమ బెంగాల్ శాసనసభ్యుడు శ్రీ హేమంతకుమార్ బోస్ ఫార్వర్డు బ్లాక్ ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ అఖిలభారత ఫార్వర్డు బ్లాక్ వామపక్షాల ఐక్యతకు కృషిచేయగలనని ఏ త్యాగానికైనా సిద్ధపడి సంస్థ ఈ ఐక్యతకై నిరంతరకృషి జరుపుతుందని అన్నారు

“మన పార్టీని కాంగ్రెసులోకి అమ్మివేసే జనరల్ తాహానసింగ్, శీలభద్రయాజీల పైఖరి ఇప్పుడు అందరికీ తెలిసింది”అని అయనన్నారు

విద్యా సంస్థలకు కాందిశీకుల ఆస్తుల విక్రయం

న్యూఢిల్లీ, మే 12

విద్యాసంస్థలకూ, తదితర ప్రజా సంస్థలకూ, కాందిశీకుల ఆస్తులవిక్రయించడం విషయమై క్రిందటి పునరుద్ధరణ శాఖాధికారుల సమావేశంలో జరిగిన సిఫార్సులను పురస్కరించుకొని కేంద్రప్రభుత్వ పునరుద్ధరణశాఖవారు రాష్ట్రప్రభుత్వాలకు ఈదినమున విపంగా ఉత్తర్వులు జారీచేశారు వివిధరాష్ట్ర ప్రభుత్వాలు ఈ సిఫార్సులను ఆయా ప్రజానంస్థలకు వివరించి తమఆధీనంక్రింద ఉన్న కాందిశీక ఆస్తులేవైనా ప్రజానంస్థలు కొనగోరినట్లయితే వాటికి సంబంధించిన భోగట్టాను ప్రాంతీయ సెటిల్మెంట్ కమీషనర్లకు తెలుపుతే తెలియపరచాలని ప్రజా సంస్థలకు సూచించడమనిదిగా కేంద్ర ప్రభుత్వ పునరుద్ధరణ శాఖవారు ఈఉత్తర్వులలో రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశించబడుయినది తమ ఆధీనంక్రింద ఉన్న కాందిశీకుల ఆస్తుల పునరుద్ధరణ మంత్రిత్వశాఖ కాలూకు సెటిల్మెంట్ వ్యవస్థతో సంప్రతించి వారి అంగీకారంపై కొనుగోలు చేయడానికి ప్రజానంస్థలకు అవకాశంఇవ్వాలని క్రిందటి పునరుద్ధరణ శాఖాధికారుల సమావేశం సిఫార్సుచేసివున్న విషయం పాఠకులు ఎరిగిందే

ప్రజానంస్థలు తాము కొనదలచుకొన్న కట్టడాలకాలూకు వివరాలను ప్రాంతీయ సెటిల్మెంట్ కమీషనర్‌కు తెలియజేయగానే కమీషనర్ ఆ కట్టడాల ధరలనులెక్కకట్టించి ప్రభుత్వానికి తన సిఫారసులను అందజేస్తాడు

ఆ సంస్థకు ఆ ఆస్తిని అమ్మడానికి ప్రభుత్వం గనుక నిశ్చయించినట్లయితే 1954వ సంవత్సరపు నిర్వాసితుల (నష్ట పరిహార, పునరుద్ధరణ) దట్టంలోని 12 వ సెక్షన్‌ను అనుసరించి సదరు ఆస్తిని స్వాధీనపరచుకొని నిర్ణీతకాలానికి ఆ ఆస్తిని ప్రజానంస్థకు విక్రయించడమవుతుంది

బాబూరావు కేసు

సెషన్స్‌కోర్టుకు నివేదన

నాగపూర్, మే 12

రిక్షావాలా బాబూరావు కేసులో ప్రధానిని హత్య చేయడానికి ప్రయత్నించిన నేరానికిగాను మొదటి క్లాసు మేజిస్ట్రేట్ శ్రీ ఆర్ జి కాజ్రూయి సెషన్స్‌కోర్టుకు నివేదించారు

ఇంతకుముందు మేజిస్ట్రేట్ నీకు సాక్షి ఎవరని బాబూరావును ప్రశ్నించగా ఆతడు వెంటనే “నెహ్రూజీ ఒక్కడే నాకు సాక్షి” అన్నాడు

భవిష్యత్తులో ప్లానింగ్

నిర్ణీత కార్యక్రమం ప్రకారం జరగాలని సూచన

సిమ్లా, మే 11

— నేడు మూడవరోజున సమావేశమయిన అభివృద్ధి కమీషనర్ల సమావేశం విస్తరణ సర్వేనుకు సంబంధించిన భవిష్యత్ ప్లానింగ్ అంతా ఒకనిర్ణీత కార్యక్రమం ప్రకారం జరగాలని సిఫార్సు చేసింది ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అంతమయ్యేనాటికి మొత్తం దేశానికి జాతీయవిస్తరణ సర్వేఫలాలు వ్యాపించేటట్లు ఈదని జరగాలి

ఆయా ప్రాంతాలు సమర్థవంతముగా అభివృద్ధిచెందడానికి అవరోధమయ్యే వాటిని తొలగించేఉద్దేశంతో ఈ కార్యక్రమం రూపొందించబడాలి సాంకేతికంగా శిక్షితులయిన మనుష్యులు తక్కువకావడం, విస్తృతంగా పథకాలు చేయకపోవడమే ముఖ్యమయిన ఇబ్బందులని సమావేశం భావించింది

కమ్యూనిటీ ప్రాజెక్టు నిర్వాహకులు ఆ యా రాష్ట్రాలకు కేటాయించబడే బ్లాకుల విషయమై ఆరు మాసాలు, వీలయితే ఒక సంవత్సరం ముందుగా సమాచారాన్నిఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాంతములో ముందుగానే అభివృద్ధి పనులు చేయడానికి దోహదము చేయాలని సిఫార్సుచేయబడింది తరువాత ఆ ప్రాంతాన్ని జాతీయవిస్తరణ బ్లాకుగా మార్చి అభివృద్ధికృషినిజరుపుతారు

ఈకాలంలో సామాన్యంగా రెండు సంవత్సరాలకు జాతీయవిస్తరణసర్వేను బ్లాకు, కమ్యూనిటీ ప్రాజెక్టుగా మార్చబడుచుంది ఈ పనంతా నాలుగుదశలలో జరుగుతుంది

వెంకట్రామన్ అపీల్ త్రోసివేత

పంజాబ్ హైకోర్టు తీర్పు

చండీఘర్, మే 12

కేంద్రప్రభుత్వ కౌన్సిల్ పదోశ్రేణులశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఎస్ ఎ వెంకట్రామన్ ఇ సి ఎస్ తనకు పడిన శిక్షవిషయమై చేసుకున్న అపీలును పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తి ఖోస్లా త్రోసివేశారు

ఈ ఉదయం ఈ తీర్పు చెబుతున్న సమయానికి కోర్టుహాలంతా జనంతో నిండిపోయింది

శ్రీ వెంకట్రామన్‌పై లంచగొండితనం అవినీతినేరాలకు విచారణ జరిగి రెండుసంవత్సరాల కఠినశిక్ష విధింపబడటం పాఠకులెరిగినదే

(యు-పి-ఐ)

నమ్మెనుకొనసాగించడానికే నిర్ణయం

30 వేలమంది కాన్పూర్ కార్మికుల సమావేశం

ఖానపూర్, మే 12

ఖానపూర్ టెక్స్‌టైల్స్ మిల్లు, జనుపమిల్లుకు చెందిన 3000 కార్మికుల సమావేశం యిక్కడ జరిగింది

సమ్మెను కొనసాగించి, చివరి వరకూ పోరాటం జరిపించాలని ఈ కార్మికులు నిర్ణయం గైకొన్నారు నిషేధ ఉత్తర్వును ధిక్కరించి అవసరమైతే పికెటింగ్ జరపాలని కూడ నిర్ణయం గైకొనబడింది

న్యూయార్క్ కళాశాల విద్యార్థిసంఘం

అధ్యక్షురాలుగా భారతీయ విద్యార్థిని ఎన్నిక

న్యూయార్క్, మే 12

భారతీయ విద్యార్థిని కుమారి శాంతిపాయ్ న్యూయార్క్ బ్రియార్ క్లిఫ్ కళాశాల విద్యార్థిసంఘానికి అధ్యక్షురాలుగా ఎన్నికైనది

కుమారి శాంతి న్యూఢిల్లీలోనున్న శ్రీ ఎ పి పాయ్ కుమార్తె ఆయన భారత ప్రభుత్వ హోం వ్యవహారాల శాఖ కార్యదర్శి అమెరికన్ శ్రీమతి పాయ్ ప్రఖ్యాత సాంఘిక సేవకురాలు

ప్రధాని రాజధాని ఆగమనం

న్యూఢిల్లీ మే 12

బరంపురం ఎ ఐ,సి సి సమావేశానికి హాజరై భారత ప్రధాని పండిత నెహ్రూ నేడు న్యూఢిల్లీ చేరుకున్నారు

రేడియో

హైద్రాబాదు

411 0 మీటర్లు (730 కిలోసై)

శనివారం మే 14

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 తె వా, 7 15 ఎ ఆర్ వెంకటాచార్ 7-45 నయ్యద్ అహమ్మద్ దాదా, ఫుజల్ 8-00 ఆం వా 8-15 హిం వా, 8-30 సహదేవ్‌సింగ్ భజన్ 8-45 నయ్యద్ అహమ్మద్ తుమ్రీ, ఫుజల్; 9-00 ప్రసారసమాప్తి

మ॥ 12-30 రాగ్‌రాగిణి (భ), 12-50 మ వా, 1 00 ఎ ఆర్ వెంకట్రామన్ 1-30 వాద్యసంగీతం (భ), 1-50 తె వా, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 5 30* గీతావళి బి ఇందిరాదేవి 5-45 భజనగోష్ఠి 6-00 కన్నడ మరాఠీ కార్యక్రమము 6-30 గంగూకాయి మణికట్టి (భ) 6 40 స్థానిక ప్రకటనలు, 6 45 గ్రామీణ జానపద గీతాలు బి ఇందిరాదేవి 7-00 తె వా, 7-15 గ్రామీణ హైదరాబాదులో ద్రాక్షపండు ప్రసంగము ఎ ఎస్ మూర్తి వ్యవసాయదారులుండి లేఖ 7-45 క వా, 8 00 వాక్కులో పాలనుసరిదేషుడం ప్రసంగం 8 15 బేగంఅఖ్తర్ తుమ్రీ (ఎ భ), 8-30 బి సహదేవ్‌సింగ్ భజన్ 8 45 నయ్యద్ అహ్మద్ ఫుజల్ 9-00 ఆం వా, 9-15 తె వా, 9 30 అఖిలభారతసంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) శ్రీ యనంగీతము కె పి అరుణాచలం నాదస్వరం 10-00 ప్రసార సమాప్తి

వెంకట్రామన్ అపీల్ త్రోసివేత

పంజాబ్ హైకోర్టు తీర్పు

చండీఘర్, మే 12

కేంద్రప్రభుత్వ కౌన్సిల్ పదోశ్రేణులశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఎస్ ఎ వెంకట్రామన్ ఇ సి ఎస్ తనకు పడిన శిక్షవిషయమై చేసుకున్న అపీలును పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తి ఖోస్లా త్రోసివేశారు

ఈ ఉదయం ఈ తీర్పు చెబుతున్న సమయానికి కోర్టుహాలంతా జనంతో నిండిపోయింది

శ్రీ వెంకట్రామన్‌పై లంచగొండితనం అవినీతినేరాలకు విచారణ జరిగి రెండుసంవత్సరాల కఠినశిక్ష విధింపబడటం పాఠకులెరిగినదే

(యు-పి-ఐ)

మీ జ్ఞాపకార్థం

(హైద్రాబాదుస్టేటు) హైద్రాబాదు.

సికింద్రాబాదు నగరాలలో

శరణార్థుల ఆస్తి బంగ్లాల వేలం

1955 సం॥

మే 15 వ తేది నుండి 21 తేది వరకు.

ఇండియా ప్రభుత్వ పునరావాస మంత్రిత్వం యొక్క ప్రాంతీయ సెటిల్మెంటు కమిషనర్ నగిర్‌దాస్ ఛేంబర్స్, ఫ్లోరిరోడ్, బొంబాయి, శరణార్థుల ఆస్తిబంగ్లాలను మెసర్సు గ్యాలీ అండ్ కం గవర్నమెంటు ఆక్షనీర్స్, ద్వారా 1955 సం॥ మే 15 వ తేది నుండి, 21 వ తేది వరకు వేలం వేయుదురు. భారతదేశపు నివాసస్థులందరు, నిర్వాసులతోసహా, వేలం సమయప్పుడు పాటపాడవచ్చును ఆస్తులకు సంబంధించిన వివరాలు, మరియు అమ్మకపు షర్తులు, బొంబాయి ప్రాంతీయ సెటిల్మెంటు కమిషనరు కార్యాలయములో గాని హైద్రాబాదు-దక్కన్ నిర్వాసుల ఆస్తికస్టోడియన్ కార్యాలయములో గాని, హైద్రాబాదులో పై ఆక్షనర్ల కార్యాలయములోగాని చూడవచ్చును పైన చెప్పబడిన ఆక్షనర్లతో ముందుగా యేర్పాటుచేసుకొని ఆస్తులను పరిశీలించవచ్చును

యస్. యస్. వర్మా,

ప్రాంతీయ సెటిల్మెంటు కమిషనర్,

బొంబాయి

Ae-372 (14)

హైద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్

ఈ క్రింది విషయములు చర్చించుటకుగాను హైద్రాబాదు పురపాలకసంఘ సమావేశము శనివారము 14-5-1955 తేది సాయింత్రము 5-0 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగును

(17) స్థాయిసంఘతీర్మానము - పన్నుశాఖ యొక్క దుర్వినియోగ పరచిన పన్నుల మొత్తములను గురించిన ఆడిటు విషయమై.

(18) „ „ మోజంజాహీ మార్కెటు టెలిఫోను బిల్లు చెల్లించు విషయము

(19) వర్కుసుకమిటి తీర్మానము — ముస్సీనది అభివృద్ధి, ముస్సీనదిలో ప్రవహించు వరదనీటిని డ్రైన్సు ద్వారా ఆపుదల చేయుటను గురించి

(20) స్విమ్మింగ్‌పూల్ కమిటీ సభ్యత్వము నుండి శ్రీ మాడపాటి హనుమంతరావు గారి రాజీనామా.

(21) విద్యాకమిటీ సభ్యత్వము నుండి శ్రీ ఆర్ థామస్‌గారి రాజీనామా

(22) 1955 సం॥ ఏప్రియల్ నెలకుగాను గ్రీవెన్సు కమిటీ ఏర్పాటులను గురించిన రిపోర్టు

సం॥ కపూర్,

పురపాలక కార్యదర్శి.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

మూన్‌లైట్ మోవిస్ కానుక

‘భూలె భటకె’



తా॥ భగవాన్, బాబురావు, శ్యామదులారి, లీలాగుప్త

చిత్ర సికింద్రాబాదు.

Trupix

నూతన రకములలో వచ్చినవి.

ట్వీడ్, గాబర్డిన్, సెర్జి, పార్కస్కిన్

సిల్కు సూటింగులు మొ॥

పెండ్లిండ్లకొఱకు

మా ప్రత్యేక స్టాకును మరువవద్దు

ఆర్. పెంటోజి

పత్తర్‌గట్టి, ౯ 4769 హైద్రాబాద

ఉలెన్, సిల్కు, మరియు నూలు కటాఫీసులు

దయచేయండి కటాపీస్ కార్నర్

సుల్తాన్‌బజారు, కాస్, హైద్రాబాదు—(ద)

AA

వాణిజ్యవ్యాపారాలు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కర్రాడు రేట్లు)
హైదరాబాద్ 12-5-1955

120 రేట్లు పల్లా ఒక్కంటికి
180 0-0 200-0-0

తెనగ	23-8-0 24-11-0
దొడ్డుబియ్యం	31-0-0 35-8-0
నెంబర్లు	32 8 0 35-0-0
సాంబర్లు కొత్తది	40-0-0 43-4 0
సాంబర్లు	45-0-0 50-0-0
మూగలు	18-0-0 23 0 0
గొటైబియ్యం	26-8-0 28-0-0
కందులు పెద్దది	24-0 0 25 8-0
కందులు చిన్నది	20-8-0 22-15-0
మినుములు	33 0 0 35-0 0
లంకలు	19-8-0
పెసలు	20-8-0 21-2-0
ఉలవలు	15-0-0 15-10-0
వెల్లం	22 0-0 22-8-0
వెల్లకొన్నలు	17-0 0 20-8-0
మిరపకాయలు	85-0-0 120-0 0
ఉల్లిగడ్డ కొత్తది	5-8 0 8 0 0
చింతపండు	23-0-0 29 8 0
కుసుములు	24-8 0 26-8-0
వెల్లనువ్వులు	50 0 0 65-0-0
ఇలాతివలు కచిన్నది (న 13)	34-0-0
బోధన్‌కర్రి (నం॥ 13)	87 0-0
ఆముదాలు	28-10-0 25 5-0
పెద్దకంపవస్త్రు	34-0-0
చిన్నకంపిలస్త్రు	28-0-0 29-0-0
కనగపస్త్రు	26-0-0 27-0-0
పెనరపస్త్రు	38-0-0
మిసపస్త్రు	55-0-0
లంకపిండి	27-0-0

16 శేర్ల మణుము

ధనియాలు	6-8-0 8-0 0
మెంతులు	8-0-0 8-4-0
వోము	3-8-0 4-0-0

12 శేర్ల మణుము

అల్లం	8 0-0
యెల్లిగడ్డ	2 0 0 3-0-0
పల్కు-నూనె	9-10-0

40 శేర్ల మణుము

నెయ్యి	85 0-0 95 0-0

ఈ ప్రకాశము ఈ రోజు అయిన ధరలు బాబాయించి రాము గిట్టిన నరులు సంపవచ్చును, తెప్పించుకోవచ్చును

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, మే 12

ప్రారంభం	34 06
ముగింపు	34 19

సంస్కృత భాషా ప్రచార సమితివారు ఆగస్టులో జరిపే పరీక్షలకై కుల్లాన్‌బజారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మే 6వ తేదీనుండి సాయంత్రం 6 నుండి 7 వరకు తరగతులు నిర్వహింపబడుతున్నవి

టెండర్ నోటీసు

నిజామాబాదు, జాల్నా స్టేషనులవద్ద సైకిల్ స్టాండు రెండు సంవత్సరములు నడుపుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు సెంట్రల్ రైల్వే బొంబాయి విక్టోరియా టర్మినస్ వారి కార్యాలయమునకు శుక్రవారము 20-5-1955 తేదీన గాని లేక అంతకుముందుగాని, అందచేయవలెను

పూర్తి వివరములకు సంబంధించిన స్టేషను మాస్టర్లతో గాని లేక డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు వారితో గాని సంప్రదించండి.

వ్యవసాయ ఆదాయపు పన్ను

హైదరాబాద్, మే 12

1955 ఏప్రిల్27వ తేదీన అసాధారణ గజెటు నెం 45లో ప్రచురించినట్లుగా 1950 నంపు హైద్రాబాదు వ్యవసాయ ఆదాయపు పన్నుచట్టం, 1955వ నంపు హైద్రాబాదు వ్యవసాయ ఆదాయపుపన్ను-సవరణ 4వ చట్టంచే ఇంకనూ మార్పుచేయబడింది

ఈ సవరణ, మినహాయింపు పరిమితిని, నదర చట్టపు 5వ సెక్షనులో నిర్ణయించినట్లుగా హోలీ మా 10,000 లకుంచి కర్రాడు రూ 5000 లకు తగ్గించింది ఇంతేగాక ఒకకుటుంబపు మొత్తం వ్యవసాయ ఆదాయం

ఆ భాగం రూ 5000 లకు మించినట్లయితే, సోదరుని భాగానికి వర్తించుటేటు ప్రకారం

ఆ సోదరుని భాగం రూ 5000 లు లేక అంతకన్నా తక్కువనున్న పక్షంలో రూపాయి 1 కి అర్థణా చొప్పున లెక్కకట్టబడుతుంది

ఈ చట్టంలోని 5వ సెక్షన్‌యొక్క 3వ ఉపసెక్షను క్రింద నేరం చేసినట్లు భావించడానికి అనుమతి అస్తులు కనుగొనబడితేచాలు అనిమితిగలిగిన అధికారుల అస్తులను జప్తు చేసినట్లయితే ఈచట్టంయొక్క నిబంధనలు మరింత సమర్థవంతం కాగలవని నిదర్శనమున్నది అందుచేతనే ఈబిల్లు ప్రవేశపెట్టబడుతున్నది

భారత రిపబ్లికుయొక్క ఐదవ సంవత్సరంలో ఈక్రింది విధంగా ఈబిల్లు పార్లమెంటుచే చట్టంచేయబడుతుంది:

1 శిక్షిక - ఈచట్టం అనిమితి నిరోధక సవరణ చట్టం, 19 అని వ్యవహరింపబడుతుంది

2 1947 2వ చట్టంలోని 5వ సెక్షనుకు సవరణ - 1947 సంవత్సరపు అనిమితి నిరోధకచట్టంయొక్క 5వ సెక్షన్‌లోని 3వ సెక్షన్ ఒకవాత ఈ క్రింది ఉపసెక్షన్ చేర్చబడగలదు

(3ఎ) ఎ సందర్భంలో (2)వ ఉపసెక్షన్‌క్రింద శిక్షింపబడిన నేరవిచారణ జరుగుతుందో, అప్పుడు నిందితుడైన వ్యక్తి దోషిగా నిరూపణకలుగు అట్టి నిరూపణ (3)వ ఉపసెక్షను క్రింద కతగా నమ్మకపై పూర్తిగా గానిలేక కొంత భాగంగానూ ఆధారపడి ఉన్నట్లయితే 2వ ఉపసెక్షన్‌క్రింద శిక్షవిధించేటప్పుడు కోర్టువారు అవసరంగా నిరితులైన వ్యక్తియొక్క ఆర్థికాధారాలను, లేక అతడి క్రమబద్ధమైన ఆదాయమార్గాలకు అనుగుణంగా ఉన్న ఆస్తిని, ఆస్తిఆధారాలు లేక ఆస్తి (3) వ ఉపసెక్షన్ క్రింద పేర్కొనబడినట్టి పరిస్థితులలో అతనిస్వాధీనంలో గాని లేక అతడి తరఫున మరొకవ్యక్తి స్వాధీనంలో గానుండి, తద్వారా అతడు అక్రమంగా అట ఆస్తిని సంపాదించినట్లు భావించడానికి అస్కారం కలిగించినట్లయితే ఆ ఆస్తి ఆవ్యక్తి యొక్కదానియని లేక రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర గవర్నమెంటు క్రింద ఉద్యోగం చేస్తున్నాడో ఆ గవర్నమెంటుకు జప్తుఅగునట్లుగా ఆదేశించవచ్చును"

ఎవరైనా వ్యక్తులుగాని లేక సంస్థలు గాని ఈ బిల్లుపై తమఅభిప్రాయాలను చెప్పదలచుకున్నట్లయితే వారు 1955 మే 25 తేదీలోపుగా నేరుగా లోక్‌సభ కార్యదర్శికిగాక శాసనశాఖ కార్యదర్శి ద్వారా తమఅభిప్రాయాలను పంపవచ్చును

రవాణాలో పక్షుల మరణం

లండన్, మే 11

భారతదేశం నుండి అమ్మకానికై వచ్చిన 301 పక్షులు నిన్న లండన్ విమానాశ్రయం చేరేసరికి చనిపోయినవని జంతువులపై హింసా నిరోధక రాయల్ సొసైటీ ప్రకటించింది

పక్షుల్ని విమానంపై తరలించే పనుల్యే మొత్తంగా మారాలని సొసైటీ హెచ్చరిస్తున్నది

పక్షులపై రంగులుచల్లడం కూడా బాటిమరణానికి కారణమన్నట్లే పేర్కొనబడింది

గోవాపట్ల నిర్లక్ష్య విధానం వీడాలి

భారత ప్రభుత్వానికి శ్రీ గురుపాదస్వామి సూచనలు

మద్రాసు, మే 12

గోవా భారత దేశాంతర్భాగమేనని నిరాఘాటంగా ప్రకటించవలసిందనీ, గోవావిముక్తి పోరాటంలో భారతీయులకూ పాల్గొడానికి అంగీకరించవలసిందనీ, గోవాపరిస్థితి పట్ల నిర్లక్ష్య విధానాన్ని విడనాడవలసిందనీ నేడు భారత ప్రభుత్వాన్ని కోరుతు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం ఎస్, గురుపాదస్వామి ఇలాఒక ప్రకటన చేశారు;

"గోవాలో పరిస్థితి ఘోరంగా ఉంది గోవాప్రజల దేశభక్తిని పోర్చుగీసు నియంతృత్వం అణచివేస్తున్నది అరెస్టులు, పదానశిక్షలు అమలవారికైనా తుగవారికైనా భారీఎత్తున సాగుతున్నాయి త్వరలో తమకు మూలభించగలదన్న ఆశాభావంతోనే గోవాప్రజలు యీనరకాన్ని భరిస్తున్నారు' అయినా వారినహాయికి ఒక అవధి ఉంది గోవాప్రజల కోర్కెలకట్ల భారత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం దురదృష్టకరం ఎంతసమయ్ భావముతో మన్యాదగా ప్రవర్తించినా గోవాప్రభుత్వం గుర్తించ లేకపోతున్నది ఇప్పుడు గోవాలో పరిస్థితి భరింపరానిదిగా ఉంది- ఏదో ఒక విధ సుడు కనపెట్టాలి ప్రభుత్వం తన నిర్లక్ష్యవిధానాన్ని విడిచిపుచ్చి తక్షణమే ఈచర్యలు తీసుకోవాలి

(1)గోవా భారత దేశాంతర్భాగమేనని ఎలుగెత్తి ప్రకటించాలి (2) తక్షణమే ఢిల్లీలోని పోర్చుగీస్ రాయబారిని మూసివేయించాలి (3) గోవాలో ప్రవేశించి అక్కడి పోరాటంలో పాల్గొనేందుకు భారతీయులనుమతించాలి ఈ చర్యలు తీసుకోకపోతే పోర్చుగీసు భూభాగం విముక్తం కావడం సందేహాస్పదమే

(యు- పి-బి)

పరిశ్రమలోని డాకరు లిగ

కార్మికమంత్రికి ఐ ఎన్.టి.యు సి సూచన

హైదరాబాదు, మే 12

రాష్ట్రంలో కార్మికులు ప్రభుత్వ భీమా పథకం అమలు జరపడాన్ని వలన వేరే ప్రత్యేకంగా డాక్టర్లను నియమించి వర్కర్లకు వైద్యసౌకర్యాలు కల్పిస్తూవచ్చిన పరిశీలనలారంభా అయా డాక్టర్లను తొలగిస్తూ వారికి నోటీసులు ఇచ్చారు

ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు శ్రీ టి అంజయ్య కార్మిక మంత్రి డా॥ మేల్కోటేను కలసి కర్మర్లకు అయా పరిశీలనలుకల్పించే వైద్య సౌకర్యాలను వారికుటుంబాల వారికి కూడా లభించగలవు కనుక రద్దుపరచడం కూడదని కోరారు. దానిపై కార్మికమంత్రి ప్రభుత్వభీమా పథకానికి చెందిన కార్పొరేషన్‌వారు పూర్తిగా వర్కర్లకు వారి కుటుంబాలకు వైద్య సౌకర్యాలు చేకూర్చగలిగే వరకు తమకు డాక్టర్లను తొలగించవలదని పారిశ్రామికులకు కోరుతూ ఉత్తర్వు విడుదలకు మంత్రి అంగీకరించినట్లు తెలుస్తున్నది

భర్త యింటి కంటె ఆత్మహత్యకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే 12

వివాహిత అయిన ఒక యువతి మోరిగేట్ వద్దగల తన యింటిపైనుండి క్రిందికిపడి ఆత్మహత్య చేసుకొనడానికి ప్రయత్నించినది

కనుంకల అనుపేరుగల ఈయువతి తిరిగి తన భర్త యింటికి వెళ్ళడానికి యిచ్ఛగించడం లేదు ఆమెను భర్త యింటికి పంపించాలని తండ్రి నిర్ణయించడం తెలుసుకొని ఇంటిపైనుండి క్రిందికి దుమికింది (హెచ్ జి)

పి. ఎస్. పి. విచ్ఛిన్నం కావటం లేదు

శ్రీ గురుపాదస్వామి ప్రకటన

మద్రాసు, మే 12

అభివృద్ధివాదులు, హేతువాద ప్రజాస్వామ్య సామ్యవాదులు తక్షణమే పి-ఎస్-పిలో చేరవలసినిందిగా విజ్ఞప్తిచేస్తూ శ్రీ ఎం ఎస్ గురుపాదస్వామి(ఎం పి) పేడొక ప్రకటనచేశారు వర్కర్లు రైతులు, మధ్యతరగతి ప్రజలను ఇప్పుడు పి-ఎస్-పి-లో చేరి బలపడాల్సిఉంది ఇందువల్ల అన్యతన భావిలో దేశమందు సోషలిజం స్థాపించే అవకాశం విస్తృతగలదు ఎందువల్లనైనా రాజకీయాల్లో పి-ఎస్-పి కొనసాగించేస్తే దేశంలో సోషలిజం కూడా కొనసాగించేసినట్లేనని మనం భావించాలి అని శ్రీ గురుపాదస్వామి అన్నారు.

పి-ఎస్-పి విచ్ఛిన్నమౌతున్నదన్నవదంతి నిరాధారం కాంగ్రెస్‌లో చేరడానికి పి-ఎస్-పి-నుండి రాజీనామా ఇచ్చినవారు సోషలిజంపట్ల ఎక్కువ విశ్వాసపాత్రతను కలిగినవారు కాదు వారిలోచాలమంది అవకాశవాదులు స్వోత్కర్షవరులు ప్రతిపక్షంగా ఉన్న పి-ఎస్-పి- వారిదాహాన్ని తీర్చజాలదు. పైగా స్వార్థత్యాగాన్ని కోరుతుంది దీనివారు సిద్ధంగాలేరు ఇక అవకి కాంగ్రెస్ తీర్మానం సూచనాతీరుకొన్నవారు కాంగ్రెస్‌లో చేరారు ఇలాంటి స్వోత్కర్షవాదులు తమంతట తామే పి-ఎస్-పి-నుండి వైదొలగినందున పి-ఎస్-పి శుద్ధికి మైంది ప్రజాస్వామ్య నిర్వహణకే ప్రమాదకరమైన ఇటువంటి రాజకీయావకాశాలుమరూర్చి ప్రజలు జాగ్రత్తవహించాలి" (యు-పి బి)

ఉద్యోగాలు

హైదరాబాద్, మే 12

ఖమ్మం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ మీర్జా యాసిన్ బేగ్‌గారికి 1955 మే 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు శాశ్వాత్మిక ప్రమోషన్ పొడిగింపుకు మంజూరీ ఇవ్వబడింది

వంజగుట్ట వద్ద బాలభవన్ వైద్యశాఖాధికారి డా॥ యం సి లాల్ వరణ్, రిపైర్ అనుటకు తయారీ కొరకు ఆయనకు 1955 అక్టోబరు 12వ తేదీనుంచి 1956 ఫిబ్రవరి 6వ తేదీవరకు 120 రోజుల ప్రివిలేజ్ సెలవు మంజూరీ ఇవ్వబడింది ఆతరువాత ఆయన సర్వీసులోకి రిపైరు అవుతారు

శాసనసభా సచివాలయ కార్యదర్శి శ్రీ యస్ యస్ ఖాలీరావుకు 1905 మే 6వ తేదీనుంచి 1955 జూన్ 4వ తేదీవరకు ప్రివిలేజ్ సెలవు మంజూరయింది

కరీంనగరు కలెక్టరుగా నే జగత్యాల అసిస్టెంటు కలెక్టరు శ్రీ యస్ వి సుందరరాజన్, ఐ ఎ యస్ శాశ్వాతికంగా ప్రమోటు చేయబడి నియమించబడినారు

రెవిన్యూశాఖ శ్రీ జి లక్ష్మీరెడ్డి, హెచ్ సి యస్ సెలవుమీద తిరిగి వచ్చిన తరువాత 1955 ఏప్రిల్ 2వ తేదీనుంచి ధోనగిరి డిప్యూటీ కలెక్టరుగా తిరిగి నియమించబడినారు

కార్మిక సహకార సంఘాల ఫెడరేషన్

సర్వసభ్య సమావేశం వివరాలు

హైద్రాబాద్, మే 12

కేంద్రసహకార యూనియన్‌లలో స్థానిక స్వపరిపాలనాశాఖ కార్యదర్శి మీర్జా నజఫుర్‌ఖాన్ అధ్యక్షతన మే 10వ తేదీన జరిగిన కార్మిక సహకార సంఘాల ఫెడరేషన్ ప్రత్యేక జనరల్‌బాడీ సమావేశంలో 1953 అక్టోబర్ 1 నుండి 1955 మార్చి 31 వరకుగల కార్యదర్శినివేదిక ఆమోదించబడింది

ఈనివేదికా వ్యవధిలో కార్మికసహకారసంఘాల ఫెడరేషన్ తరఫున చిక్కడపల్లి,సనత్‌నగర్ అమ్ముకూడాల్లో 20 లక్షలవిలువగల నెయ్యిఇత్తు కట్టబడ్డాయి ఫెడరేషన్ ఏర్పాటైనప్పటినుండి యింతవరకూ 25 లక్షలవిలువగల 1950 ఇళ్ళనిర్మాణం జరిగింది ఇప్పుడు 2 గదులగల 40 ఇళ్ళు నిర్మాణంకానున్నాయి 1955 సంవత్సరానికి ఎక్కువపథకం మంజూరు చేయవలసిందిగా ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరింది

ఇప్పటివరకు ఫెడరేషనుకు అప్పుగింద బడినవని పూర్తిగానిర్వహించబడి ఉన్నందున 1955 55లో పారిశ్రామిక గృహనిర్మాణ శాఖామంత్రిందనిర్మించ బడవలసిన్న మూడుకాలనీల్లో రెండికిరెండిన 101 ఇళ్ళ నిర్మాణబాధ్యత కూడా అప్పగించబడాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉపాధ్యక్షుడు శ్రీజి వెంకటస్వామి ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడింది

దఫాలవారీగా తీర్చుకొనే పద్ధతిని ఫెడరేషన్ కార్యక్రమాలనిర్వహణకు 4 లక్షల పెట్టుబడినికూడా ప్రభుత్వం ఇవ్వాలని కోరుతూ తీర్మానించబడింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ ఎస్. వెంకటస్వామి ప్రభుత్వం ఇప్పుడు సామ్యవాదరీతి వ్యవస్థానిర్మాణానికి తలపెడుతున్నందున కార్మికసహకార సంఘాలకృషి ఎంతైనా అవసరమున్నారు ప్రభుత్వపు పనులను కార్మికసహకారసంఘాలద్వారా చేయించుకొనే పద్ధతి పెట్టమొదలే సారిగా హైద్రాబాదు ప్రభుత్వమే అనుసరించిందనీ సహకారసంఘాల ఫెడరేషన్ కృషిని కేంద్ర వర్క్స్ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్‌కూడా అభినందించారనీ ఆయన అన్నారు

1954 జులై 1 నుండి 1955 జూన్ 30 వరకుగల బడ్జెట్‌ను జనరల్‌బాడి ఆమోదించింది

తర్వాత 50 కార్మిక సహకారసంఘాలకు సంబంధించి ఫెడరేషన్ కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి చిక్కడపల్లి, సోమాజిగూడా, జగత్గిరిగుట్టా, చింతలబస్తీ, ఖైరతాబాద్, లాలాపేట్లక్ష్మీఎల్లారెడ్డిగూడాల సహకారసంఘాలనుండి ప్రతినిధులు ఎన్నికయ్యారు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్ష పదవికి శ్రీ ఎస్ గోవిందరాజన్ నియామకం

న్యూఢిల్లీ, మే 12

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులలో అందరికంటే సీనియర్ అయిన శ్రీ ఎస్ గోవిందరాజన్‌ను యీ కమీషన్ అధ్యక్షునిగా రాష్ట్రపతి నియమించినట్లు దేశ వ్యవహార మంత్రిత్వశాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటనవల్ల తెలుస్తోంది 1955 డిసెంబరు వరకూ వీరుయీపదవిలో వుంటారు

ఇంతవరకూ యీ కమీషన్ అధ్యక్షుడుగా వుంటున్న శ్రీ ఆర్ ఎస్ వెంకట్రి, యీ పదవినుంచి ఇండియన్ సివిల్ సర్వీసులుంచి రిటైరయ్యారు

రాష్ట్రశాసనసభా స్పీకర్

శ్రీ కాశీనాథరావు వైద్య మే 8న ముంబాయి (బొంబాయి) లో దేవంగి కడుపడానికి వెళ్ళారు వారు తిరిగి జూన్ రెండవవారములో వస్తారు

వ్యవసాయ కూలీలు

మహారాష్ట్ర పి సి,సి కార్యదర్శి అభిప్రాయం

పూనా, మే 11

గ్రామాలలోని వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలచట్టం అమలుజరుపబడనక్కరలేదనీ, ఈ చట్టం అమలు జరిగినంతమాత్రాన వ్యవసాయ కూలీల వేతనాలస్థాయి పెరగబోదనీ మహారాష్ట్రలో భూ సమస్యలను గురించి మాట్లాడుతూ మహారాష్ట్ర పి-సి-సి కార్యదర్శి జి-ఎస్ ఖర్దే అన్నారు

ఈ కనీస వేతనాల చట్టం అమలుకు బదులు గ్రామాల్లో లేదా కనీసం తాలూకాలవారీగానైనా పరిశ్రమలను ప్రభుత్వం స్థాపిస్తే భూమితో పాటు వ్యవసాయకూలీల వేతనస్థాయి పెరుగుతుందని ఆయన సూచించారు 'జీవనస్థాయి పెరగడానికి ప్రధానాంశము భూమి, వ్యవసాయోత్పత్తులేనని ఆయన అన్నారు.

(యు-పి-బి)

ఖమ్మానికి హరిజన నాయకుల ప్రయాణం

హైద్రాబాద్, మే 12

ఖమ్మంవద్ద గ్రామంలో ఇటీవల మాల మాదిగలమధ్య జరిగిన కొట్లాటను గురించి విచారించడానికి నల్గురు హరిజన నాయకులు వేరుఖమ్మంవెళ్ళారు. ఈ సంఘటనను గురించి ప్రస్తావించి అఖిల హరిజన్ హైద్రాబాద్ షెడ్యూల్డు మాజీశేరన్ష, షెడ్యూల్డు తరగతుల జాతీయ సమాఖ్యకు చెందిన వర్గాల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బి రామారావు నవర్ణ హిందువులు అస్పృశ్యతా నివారణకు పూనుకుంటున్న యీరోజుల్లో ఇట్టి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు శాంతిక కార్యకర్తలు స్థానిక నాయకులు జాగ్రత్త వహించాలనీ సంఘటనలు జరుగకుండా విశ్వాసాన్ని నెల్లడిస్తూ ఆయన హరిజనుల్లోని అన్ని తరగతులవారు శాంతిగా సమైక్యంగా జీవించాలని విజ్ఞప్తి చేశారు (ఎ-ఎన్-ఎస్)

శ్రీ హరిశ్చంద్ర హెడా

హయిదరాబాదు, మే 12

ఎ ఐ-సి సి- సమావేశంలో పాల్గొనడానికి బరంపురం వెళ్ళియున్న శ్రీ హరిశ్చంద్ర హెడా ఎం-పి- మూడు రోజులపాటు ఆచార్య వినోబాభావేతో కలసి మూడురోజులపాటు పర్యటిస్తారు ఆయన మే 14 వ తేదీన హయిద్రాబాద్‌కు తిరిగి వస్తారు

యు పి బి

స్టడీ సర్కిల్

హయిద్రాబాద్, మే 12

శుక్రవారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ శ్రీ రంగస్వామి అయ్యంగార్ గారు స్థానిక 'స్టడీసర్కిల్' మరియు "ఆదర్శ బాలబాలికాలయము"ను సందర్శించారు ప్రయోజనకరమైన ఇట్టి సంస్థల నభివృద్ధిపరచుట అవసరమని కార్యకర్తల కార్యకలాపములకు సంతృప్తినంది విశాలముగా 50 రూపాయిలు మరికొన్ని అమూల్య గ్రంథములను వారు సమర్పించారు

హైద్రాబాద్ ప్రదేశ్

గౌడజన సంఘ అధ్యక్షుడుగా డిప్యూటీమేయర్ జి సాంబయ్య (సికింద్రాబాద్) సభ్యులుగా శంకరనారాయణగౌడ్, ఎం వి రామన్ గౌడ్, రాఘవులు గౌడ్, సత్యనారాయణ గౌడ్, బి లింగం గౌడ్, డి అంజయ్య గౌడ్, ధర్మభిక్షు గౌడ్, ఎ బుచ్చయ్య గౌడ్, కాశీనాథం, కె రాజయ్య గౌడ్, జి ఎన్ గౌడ్, రామారావు గౌడ్ నానా గౌడ్, రాములింగం గౌడ్, వెంకయ్యగౌడ్, దయానందంలు ఎన్నికయ్యారు

రాష్ట్ర కార్మికమంత్రి డా॥

జి. ఎస్ మేల్కోటే మే 13వ బయలుదేరి బొంబాయిపోయి అక్కడ కార్మికమంత్రుల సమావేశములో పాల్గొని తిరిగి 17వ తేదీన తిరిగివస్తారు

కుటుంబ భృతికి బేగం షేకబ్దుల్లా అంగీకారం

శ్రీనగర్, మే 12

కాశ్మీర్ మాజీ ప్రధాని షేకబ్దుల్లా భార్య యిమ్మడి రాష్ట్ర ప్రభుత్వం నుండి నెలకు వెయ్యి రూపాయల కుటుంబ భృతిని స్వీకరించేందుకుఅంగీకారం తెలిపింది

షేకబ్దుల్లా అరెస్టు తర్వాత 1953 ఆగస్టులోనే యీ కుటుంబ భృతి మంజూరైంది కాని అప్పుడామె అందుకంగీకరించలేదు ఇప్పుడామె అభృతిని స్వీకరిస్తానని ప్రభుత్వానికి తెలిపింది కడపసారం ఉత్తర్వులు జారీ అవుతున్నాయి

మెహర్‌చంద్ ఖన్నా

కొత్తఢిల్లీ, మే 12

ఓంకార్‌నాథ్ రాజీనామా మూలన విడుదలైన ఖాళీలో ఢిల్లీ రాష్ట్రానియోజకవర్గంనుండి రాజ్యసభకు కేంద్ర పునరావాస మంత్రి మెహర్‌చంద్ ఖన్నా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. (యు-పి బి)

నల్లగొండ సిటీ మునిసిపాలిటీ

అధికారావరణలోపల ఖాళీ బండ్లపై పాలుకు ఒకరూపాయికుబదులుగా కర్రాడు రూ 3లచొప్పున బాడుగపు పన్ను వసూలు చేయవలసిందిగా రాజప్రముఖు ఆదేశించారు ఈ ప్రకటన అధికార గజెటులో ప్రచురించబడిన పెలరోజుల తరువాతనుంచి ఇది అమల్లోకి వస్తుంది

సెంట్రల్ రైల్వే వేలం ప్రకటన

ఇందుమూలమున సర్వ జనులందరికి తెలుపునదేమనగా రైల్వే పాలకవర్గము వారు 1890 నం॥ ఇండియన్ రైల్వే అక్టబొక్క 55 మరియు 53 వెక్షనుల ప్రకారము సికింద్రాబాదు నుండి ఇచ్చు పెద్దపు వద్దకు, మరియు సికింద్రాబాదు రైల్వే స్టేషను ఆవరణములో లాస్టు ప్రాపర్టీ ఆఫీసు వద్దకు, 1955 నం॥ జూన్ 5 వ తేదీ ఆదివారము ఉ॥ 10-0 గం॥ లకు అవసరములైన అన్ క్లెయిమ్డు వస్తువులను బహిరంగముగా వేలము చేసెదరు

1 కొన్నలనంచులు
2 బియ్యపు నంచులు.
3 ఉప్పు నంచులు
4 ఇ, బి కాలెన్సు
5 జి బి పైపులు
6 యంత్రసామానులు
7 వివిధ వస్తువులు

డబ్బు చెల్లింపు నిబంధనలు - భారత నాణెములలో వేలం పాటేకమున నగదు చెల్లించవలెను

రైల్వే పాలకవర్గమువారు వేలము వస్తువులను నిరాకరించవచ్చును

వేలపు వస్తువులలో దేనైనను వేలంచేయకుండా ఆపుదలచేసే అధికారము రైల్వే పాలకవర్గము వారు కలిగియున్నారు

పూర్తి వివరములకు క్లర్కు ఇన్ ఛార్జి లాస్టుప్రాపర్టీ ఆఫీసు, సికింద్రాబాదు రైల్వే స్టేషన్ లేక క్లెయిమ్సు సూపరింటెండెంటు సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి పొందవచ్చును.

వస్తువులు తనిఖీకొరకు 1955 జూన్ 4 వ తేది 11 గంటల నుండి 4-0 గం॥ వరకు తెరచియుంచబడును



ఉషా

కుట్టు- మిషనులు.
నూతనమైనవి.
కుటుంబ టైలర్ అండ్ ఇండస్ట్రియల్ మోడల్స్.
స్టాకునుండి దొరుకును.
దేశమున మంచివని పొగడబడినవి
చాలకాలము మన్నును మరియు తక్కువధర
హయిద్రాబాదు రాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్స్
నథూలాల్జి
కింగ్స్‌వే సికింద్రాబాదు ఫోన్ 7415 | కన్‌ఫెక్షనరీ హయిద్రాబాదు. ఫోన్ 5118
A.A జిల్లాలోని ముఖ్య పట్టణములలో ఎజంట్లు కలరు

అమ్మకమునకు
(1) సెకండ్‌హ్యాండు హ్యాండ్ ప్రెస్సు- డెమ్మి సైజు.
(2) " " కార్డుబోర్డు కట్టింగుమిషన్.
(3) " " యెవరి వేయింగుమిషన్ 1 టన్ను
(4) " " ఇంగ్లీషు ప్రింటింగ్ మిషన్.
డబల్ డిమ్మి- క్రెమ్నర్ మేకర్.
(5) " " ఇంగ్లీషు కేసులు
పై వస్తువులను ఈ కార్యాలయములో చూచికొని బేరమాడవచ్చును
మేనేజరు,
గోలకొండ పత్రిక.

6 వ సంయుక్త వారము
తల్‌వార్ ఫిలిమ్స్ కానుక
'రుఖ్ సాన'
తారా మీనకుమారి, కిషోర్‌కుమార్, షమ్మి, రణ్‌ధీర్ మొ॥
జమ్‌జుద్ మహల్ హయిద్రాబాదు
Trupix

6 వ సంయుక్త వారం.
అంజలి వారి త్రివారికథ తెలుగు
తారలు - అంజలి- కన్నాంబ- బాలసరస్వతి- నాగయ్య- నాగేశ్వరరావు- యస్. వి రంగారావు.
సాగర్ హైద్రాబాదు. | ప్యారడైజ్ సికింద్రాబాదు పూర్ణారిలీజ్ | మార్కండేయ వరంగల్

PRINTED AND PUBLISHED BY K. HANUMAN [illegible] B.A., FOR THE GOLCONDA PUBLICATIONS LTD., AT GOLCONDA PRESS, HYDERABAD.